**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

A.P VISION TV

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 9700370499

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్‌ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | శుక్రవారం 11-07-2025 | సంపుటి : 11 | సంచిక : 162 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# ఉపాధ్యాయుడిగా మారిన సీఎం చంద్రబాబు

**పండుగ వాతావరణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం**

**ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి లోకేష్**

**చంద్రబాబు పాదాలకు నమస్కరించిన లోకేష్**

**చంద్రబాబుతో కలిసి విద్యార్థులతో ఇష్టాగోష్టి**

**పాఠాలు చెప్పిన సీఎం చంద్రబాబు.. విద్యార్థిగా మారి శ్రద్ధగా విన్న మంత్రి లోకేష్**

**పాఠశాలల్లో మార్పులు తీసుకు వచ్చారంటూ మంత్రి లోకేష్‌ను ప్రశంసించిన సీఎం చంద్రబాబు**



పుట్టపర్తి, జులై 10: శ్రీ సత్యసాయి జిల్లా జడ్పీ పాఠశాలలో జరిగిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం మెగా పీటీఎం 2.0 కార్యక్రమం ఆద్యంతం పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోపాటు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వారు ముఖాముఖి నిర్వహించారు. తొలుత జిల్లాలో కొత్త చెరువులోని జూనియర్ కళాశాల ప్రాంగణానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదాలకు మంత్రి నారా లోకేష్ నమస్కరించారు.అనంతరం తన నలుగురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద సాయం పొందిన పి. మాధవితోపాటు వారు సీఎం చంద్రబాబు పాదాలకు నమస్కారం చేసి ఆశీర్వాదం పొందారు. ఆ తర్వాత తల్లల గొప్పదనంతో పాటు తల్లికి వందనం పథకం గురించి తెలియజేసేలా కళాశాలలో ఏర్పాటు చేసిన చిత్రాలను సీఎం పరిశీలించారు. అనంతరం ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం మధ్య జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

**చంద్రబాబుతో విద్యార్థులు ఇష్టాగోష్టి** ముందుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థుల.. ప్రగతి, అభిరుచి, ప్రవర్తన, ఆరోగ్యం హాజరు తదితర అంశాలతో కూడిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు పి. రిహాన్ బాష, పి. జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను ఆయన పరిశీలించారు.

వారి మార్కులను అడిగి తెలుసుకున్నారు. వారి తల్లిదండ్రులతో సైతం మాట్లాడారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇంకా బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్కూల్‌కు గైర్హాజరైన విద్యార్థులకు సంబంధించి తల్లిదండ్రులకు ఆగష్టు నుంచి మెసేజ్ రూపంలో తెలియజేస్తామని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ తెలిపారు.

**ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు చెప్పిన చంద్రబాబు..** పదో తరగతి విద్యార్థులతో ఇష్టాగోష్టి అనంతరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి బి సెక్షన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.. ఉపాధ్యాయుడుగా మారి విద్యార్థులకు 'వనరులు' అనే సబ్జెక్ట్‌పై క్లాస్ చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థిగా మారిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్.. ముందు బెంచీలో కూర్చొని వారు చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విన్నారు.మానవ వనరులు అంటే ఏమిటి, సహజ వనరులు, పునరుత్పాదక వనరులు, పునరుత్పాదకం కాని వనరులపై విద్యార్థులకు ముఖ్యమంత్రి పాఠాన్ని బోధించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి.. వారి నుంచి సమాధానాలు రాబట్టారు. సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. తద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలని వారికి దిశానిర్దేశం చేశారు.

**మంత్రి లోకేష్ ను ప్రశంసించిన ముఖ్యమంత్రి చంద్రబాబు** భవిష్యత్‌లో విద్యార్థులు ఏం కావాలనుకుంటున్నారని ఈ సందర్భంగా విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడిగి తెలుసుకున్నారు. పోలీస్, డాక్టర్, ఐఏఎస్, క్రికెట్ ప్లేయర్లు కావాలనుకునే వారు చేతులు పైకి ఎత్తాలని సూచించారు. వారంతా తమ లక్ష్యాన్ని చేతులుపైకి ఎత్తి చెప్పారు. విద్యార్థులకు ఆశయం ఉండాలని.. ఆశయ సాధన కోసం ఇప్పటి నుంచే కష్టపడి చదవాలని మార్గదర్శనం చేశారు. అందరికీ గుడ్ లక్.. ఆల్ ది బెస్ట్ చెప్పారు.రాజకీయ నాయకులు కావాలనుకునే వారు చేతులు ఎత్తాలని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ అడగగా.. ఎవరూ చేయిపైకి ఎత్తలేదంటూ నవ్వులు పూయించారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. నారా లోకేష్ బాగా చదువుకున్నారు. మంత్రి అయ్యారు. తల్లికి వందనం అమలు చేశారా? లేదా?.. పాఠశాలల్లో మార్పులు తీసుకు వచ్చారంటూ ఆయనను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డులు పరిశీలించారు. మార్కులపై ఆరా తీశారు.

# నా కుమారులను రక్షించండి.. మహిళ వినతి.. స్పందించిన పవన్



అమరావతి, జులై 10: ఎవ్వరు ఎలాంటి ఆపదలో ఉన్నా, తమకు సహాయం చేయండి అని అర్థిస్తే చాలు వెంటనే స్పందిస్తారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ . ఇటీవల తీవ్ర కష్టాల్లో ఉన్న నటి పాకీజాకు డిప్యూటీ సీఎం ఆర్థిక సాయం అందించారు. ఇలా ఎంతో మందికి.. అనేక విధాలుగా సహాయం అందించారు ఉపముఖ్యమంత్రి. ఇప్పుడు తాజాగా ఓ మహిళ కష్టం చూసి చలించిపోయారు. ఆ మహిళ సమస్య విన్న వెంటనే తక్షణమే స్పందించారు డిప్యూటీ సీఎం.మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఓ మహిళ వినతి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం.. ఈ సమస్యను విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకువెళ్లారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించి ఏజెంట్ చేతిలో మోసపోయి విదేశాల్లో మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో మగ్గుతున్న తమ కుమారులను రక్షించాలని పవన్‌ను విజయనగరానికి చెందిన గండబోయిన సూర్యకుమారి అనే మహిళ కోరారు. మయన్మార్ సరిహద్దుల్లో బందీలుగా ఉన్న తమ వారి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని, వారిని విడిపించేందుకు సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.తమ ఇద్దరు కుమారులతో పాటు 8 మంది మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో ఉన్నట్లు డిప్యూటీ సీఎంకు మహిళ చెప్పారు. దీనిపై వెంటనే స్పందించిన పవన్.. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లారు. మానవ అక్రమ రవాణా ముఠాల చెరలో చిక్కుకున్న వారిని రక్షించాలని కోరారు. ఈ వ్యవహారంపై విదేశీ వ్యవహారాల శాఖ సానుకూలంగా స్పందించింది. విదేశాల్లో మగ్గుతున్న వారిని వెనక్కి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ సీఎం పవన్‌కు విదేశీ వ్యవహారాల శాఖ హామీ ఇచ్చింది.

# స్కూళ్లలో నో పాలిటిక్స్.. అంతా బయటే: మంత్రి లోకేష్



పుట్టపర్తి, జులై 10: గురు పౌర్ణమి నాడు పుట్టపర్తిలో మెగా పీటీఎమ్ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ (అన్నారు. పుట్టపర్తిలోని కొత్తచెరువు జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన మెగా పీటీఎంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. అమ్మంటే రెండు అక్షరాలు కాదని.. అమ్మను గుండెల్లో పెట్టుకుని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తాను విద్యాశాఖ మంత్రి అవగానే ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన దుస్తులు, పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయాలు ఉండవని.. బడి గేటు బయటనే పాలిటిక్స్ అని చెప్పుకొచ్చారు.స్కూల్ నుంచి పిల్లలు ఇంటికి వచ్చాక చదువుపై పేరెంట్స్ బాధ్యతగా ఉండాలని సూచించారు. అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని.. విద్యాశాఖ ఆధ్వర్యంలో కోటి మొక్కలు నాటుతామని వెల్లడించారు. ప్రతి మొక్కకు గ్రీన్ పాస్ పోస్ట్ ఇస్తున్నామని తెలిపారు. గ్రీన్ పాస్ పోస్ట్ ద్వారా మొక్క పరిస్థితిని తెలుసుకోవచ్చన్నారు. 2019లో మంగళగిరిలో ఓడిపోయానని... కానీ కసితో కష్టపడి 2024లో భారీ మెజార్టీతో విజయం సాధించానని చెప్పుకొచ్చారు.

# ఏపీలో జనగణనకు ప్రభుత్వం పచ్చ జెండా



అమరావతి, జులై 10: రాష్ట్రంలో జనగణన చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2027 మార్చి 1 నుంచి ఏపీ వ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభంకానుంది. ఈ మేరకు ఈరోజు (గురువారం) జీఏడీ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ ఆదేశాలు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన జనగణన గెజిట్ నోటిఫికేషన్‌ను సర్కార్ తిరిగి ప్రచురించింది. 2027లో దేశవ్యాప్తంగా జనగణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. జనగణన కోసం ఈ ఏడాది జూన్ 16న కేంద్ర హోం శాఖ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 2027 మార్చి 1 నుంచి దేశవ్యాప్తంగా జనగణన ప్రారంభంకానుంది. అదేరోజు ఏపీ వ్యాప్తంగా కూడా జనగణన ప్రక్రియ మొదలుకానుంది.కాగా.. భారత జనాభా లెక్కల ప్రక్రియను రెండు దశల్లో నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. మొదటి దశ అక్టోబర్ 1, 2026 నుంచి మొదలుకానుంది. తొలిదశలో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ లో జనగణన జరుగనుంది. ఇక రెండవ దశ మార్చి 1, 2027 నుంచి దేశంలోని మిగిలిన రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియ ప్రారంభమవుతుంది.

# తక్కువ ఖర్చుతో బ్యాటరీ సైకిల్

**విద్యార్థి సిద్ధూకు పవన్ ప్రశంసలు**

**లక్ష రూపాయాల నజరానా అందచేత**



అమరావతి,జూలై10: అతి తక్కువ ఖర్చుతో, బ్యాటరీతో నడిచే సైకిల్‌ను రూపొందించిన విజయనగరం జిల్లాకు చెందిన ఇంటర్ విద్యార్థి రాజాపు సిద్ధూని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. వినూత్న ఆలోచనతో సరికొత్త ఆవిష్కరణకు రూపం ఇచ్చిన సిద్ధూ గురించి సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న పవన్.. అతణ్ని మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. అతని ఆలోచనలు తెలుసుకుని అబ్బురపడ్డారు. సిద్ధూ రూపొందించిన గ్రాసరీ గురూ వాట్సప్ సర్వీస్ బ్రోచర్ చూసి ప్రత్యేకంగా అభినందించారు. అతని ఆలోచనలకు మరింత పదును పెట్టాలని ఆకాంక్షిస్తూ రూ.లక్ష ప్రోత్సాహకం అందించారు. ఆ సైకిల్‌పై సిద్ధూని కూర్చోబెట్టుకొని నడిపారు. సిద్ధూది విజయనగరం జిల్లాలోని జాడవారి కొత్తవలస గ్రామం. తన ఇంటి నుంచి దూరంగా ఉన్న కాలేజీకి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డ సిద్ధూ.. స్వయంగా ఒక బ్యాటరీ సైకిల్‌కు రూపకల్పన చేశాడు. ఈ సైకిల్‌ను మూడు గంటలు పాటు ఛార్జ్ చేస్తే 80 కిలోమీటర్ల ప్రయాణించగలదని సిద్ధూ పేర్కొన్నాడు.

# నిరుపేద కుటుంబానికి హోంమంత్రి అనిత అండ

అనకాపల్లి జిల్లా, జులై 10: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు 'జీరో పావర్టీ - పీ4 - మార్గదర్శి - బంగారు కుటుంబం' పాలసీకి విశేష స్పందన వస్తోంది. పేదలకు చేయూతనిచ్చేందుకు పీ4లో భాగస్వాములయ్యేందుకు సంపన్న వర్గాలు ముందుకు వస్తున్నాయి. ఎంతో మంది ప్రముఖులు, పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు సాయంగా నిలుస్తున్నారు. ఇప్పుడు తాజాగా.. ఓ నిరుపేద కుటంబానికి హోంమంత్రి వంగలపూడి అనిత అండగా నిలిచారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు హోం మంత్రి. పీ4 విధానంలో నిరుపేద కుటుంబానికి మంత్రి అనిత అన్ని విధాలుగా సాయంగా నిలిచారు. యస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామానికి చెందిన బాబ్జి కుటుంబానికి ఉపాధి కొరకు రెండు జర్సీ ఆవులను కొనిచ్చారు మంత్రి.



అలాగే వారి కుమారుడు రూపస్ చదువు పూర్తయ్యే వరకు అయ్యే పూర్తి ఖర్చును హోంమంత్రి భుజాన వేసుకున్నారు. తక్షణం ఆర్థిక సహాయం అందజేశారు. 2012లో జరిగిన రోడ్డు ప్రమాదం బాబ్జిని వికలాంగుడిగా మార్చింది. దీంతో కుటుంబపోషణ భారంగా మారింది. ఈక్రమంలో వారం రోజులు క్రితం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో హోంమంత్రి అనితను కలిసి తన కష్టాలు చెప్పుకున్నాడు బాబ్జి. బాబ్జి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ దీనస్థితి విని మంత్రి చలించిపోయారు.

# సంపాదకీయం

శుక్రవారం 11-07-2025

## బ్రిక్స్‌పై అగ్రరాజ్యం అక్కసు

బ్రిక్స్ దేశాలపై ఇప్పటికే ట్రంప్ కన్నెర్రచేశారు. అమెరికా విధానాలను వ్యతిరేకించే దేశాలపై 10శాతం అదనపు సుంకం తప్పదంటున్నారు. అయితే ట్రంప్ ఏకపక్ష టారిఫ్‌లను వ్యతిరేకించాయి బ్రిక్స్ దేశాలు. బ్రిక్స్ ప్రకటనపై భారత్ కూడా సంతకం చేసింది. రియో డిక్లరేషన్‌పై రియాక్షయిన ట్రంప్..బ్రిక్స్ దేశాలను వదిలేది లేదంటూ హెచ్చరికలు జారీ చేశారు.కొన్ని దేశాల పెడధోరణులను బ్రిక్స్ వేదికగా దునుమాడటంలో భారత్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుంది. ఈసారీ అదే సాంప్రదాయం కొనసాగింది. బ్రెజిల్ రాజధాని రియోడీ జనిరోలో జరిగిన సదస్సులో దక్షిణార్ధ గోళానికి (గ్లోబల్ సౌత్) జరుగుతున్న అన్యాయాన్ని ఎండగట్టడంలోనూ, ఉగ్రవాదంపై గోడమీది పిల్లివాటం ప్రదర్శిస్తున్న పలుదేశాల వైఖరిని తూర్పారబట్టడంలోనూ భారత ప్రధాని ఏమాత్రం వెనుకాడలేదు సరికదా, ఈసారి అంతర్జాతీయ సంస్థలు అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను సైతం కడిగి పారేశారు. రెండు అగ్రదేశాల ప్రతినిధులు.. రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ గైర్హాజరైన ఈ సదస్సును ముందుకు నడిపించడంలో ఆతిథ్య దేశం బ్రెజిల్‌తో కలిసి భారత్ కీలకపాత్ర పోషించింది. భద్రతామండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వంటి అంతర్జాతీయ సంస్థలు తమను తాము సంస్కరించుకోవలసిన ఆవశ్యకతను ప్రధాని చాటిచెబుతూ, 21వ శతాబ్దపు సాఫ్ట్‌వేర్‌ను 20వ శతాబ్దపు టైప్ రైటర్లతో నడపలేమని చురకలంటించారు. బ్రిక్స్ కూటమిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి నోరు పారేసుకున్నారు. అమెరికాను ఇబ్బంది పెట్టడానికి, డాలరును దెబ్బకొట్టడానికే బ్రిక్స్ ఏర్పాటైందని ఆయన మండిపడ్డారు. బ్రిక్స్ కూటమిలోని దేశాలపై 10శాతం సుంకాలను విధిస్తామని ట్రంప్ మరోసారి వార్నింగ్ ఇచ్చారు. ‘వారు ఆటలాడటానికి ప్రయత్నిస్తే నేనూ ఆడతా. ఎవరైనా బ్రిక్స్‌లో ఉంటే వారిపై 10శాతం సుంకాలు తప్పవు. బ్రిక్స్ ఇప్పటికే చీలిపోయింది. ఒకరిద్దరు మాత్రమే బ్రిక్స్‌లో ఉన్నారు. వాస్తవానికి బ్రిక్స్‌తో పెద్ద ముప్పేమీ లేదు. కానీ వారు డాలరును ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లుగా అనుమానం కలుగుతోంది. డాలర్ విలువను కోల్పోవడానికి సిద్ధంగా లేం. ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్‌కు భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం ఇప్పటికీ అందని ద్రాక్షగా ఉందన్న విషయాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, ప్రపంచ జనాభాలో మూడింట రెండు వంతులమందికి ఆయా సంస్థల్లో ప్రాతినిధ్యం లభించడం లేదని మండిపడ్డారు. దక్షిణార్ధ గోళానికి తగిన ప్రాముఖ్యం ఇవ్వలేని సంస్థలు సిమ్ కార్డు ఉండీ నెట్‌వర్క్ లేని మొబైల్ ఫోన్లవంటివేనని ఎద్దేవా చేశారు. ఇదే సదస్సులో భాగంగా శాంతిభద్రతలపై జరిగిన సమావేశంలో ప్రధాని పహల్గాం ఉగ్రదాడిని నేరుగా ప్రస్తావిస్తూ, ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని, దానివల్ల నష్టపోయేవారినీ ఒకే గాటన కట్టకూడదని హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడిని బ్రిక్స్ సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఖండించడం ఆహ్వానించదగిన పరిణామం. రియో డీ జనీరో వేదికగా బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతుండగానే అగ్రరాజ్యాధినేత అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు ఇచ్చే బ్రిక్స్ దేశాలపై అదనంగా 10 శాతం పన్నులు విధిస్తామంటూ బెదిరింపులకు దిగడం ఆయన తెంపరితనానికి అద్దం పడుతోంది. బ్రిక్స్ దేశాలపై అమెరికాకు ఏనాటినుంచో కడుపుమంట ఉంది. సుమారు పాతికేళ్ల క్రితం బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలతో ‘బ్రిక్’గా ఏర్పడిన ఈ కూటమి ఇంతై, వటుడింతై అన్న రీతిలో అంతకంతకూ విస్తరిస్తోంది. 2010లో దక్షిణాఫ్రికా చేరికతో ‘బ్రిక్స్’గా పేరుమార్చుకున్న ఈ కూటమి ఇటీవలే ఈజిప్టు, ఇథియోపియా, ఇండోనేసియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలకూ చోటు కల్పించింది. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని గమనించిన మరో 20కి పైగా దేశాలు ఈ కూటమిలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. బ్రిక్స్‌ను పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి తెరదించేందుకు ఏర్పడిన కూటమిగా అమెరికా, ఇతర ఐరోపా దేశాలూ భావిస్తున్నాయి. ముఖ్యంగా కూటమిలో చైనా, భారత్ ప్రాబల్యం పెరగడాన్ని అగ్రరాజ్యం జీర్ణించుకోలేకపోతోంది. డాలర్ పై ఆధారపడకుండా ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసుకోవాలన్న బ్రిక్స్ దేశాల అభిమతాన్ని తప్పుపడుతోంది. బ్రిక్స్ దేశాలు డాలర్‌తో ఆటలు ఆడాలనుకుంటే తాము వాణిజ్యంతో వారికి చెక్ పెడతామంటూ ట్రంప్ చేసిన తాజా హెచ్చరికలు ఈ కోణంలోంచి అర్థం చేసుకోవాలి. ప్రపంచ జనాభాలో 46 శాతానికి బ్రిక్స్ దేశాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ప్రపంచ జిడిపిలో 35 శాతం వాటాను, చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటాను కలిగి ఉన్న బ్రిక్స్ కూటమిపై పాశ్చాత్య దేశాలు ఎంతోకాలంగా తృణీకార ధోరణి కనబరుస్తున్నాయి. జి7 దేశాలు అమెరికాకు సానుకూలంగా ఉంటే, బ్రిక్స్ మాత్రం ఎటువైపూ ఒరగకుండా, తనదైన రీతిలో స్వతంత్ర ప్రతిపత్తితో ముందుకు సాగుతుండటం అగ్రరాజ్యానికి సైతం మింగుడుపటడం లేదు. బ్రిక్స్ కూటమిలో ఉన్నంతమాత్రాన అమెరికాకు తాను వ్యతిరేకం కాదని తెలియజెప్పేందుకు అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కలసి భారత్ క్వాడ్ కూటమిగా ఏర్పడిందన్నది గమనార్హం. బ్రిక్స్ కూటమి పాశ్చాత్య దేశాలకు అసూయ పుట్టించేదిగా ఉన్నా, ఈ కూటమి వేడిపండును తలపిస్తోందన్న సంగతిని విస్మరించకూడదు. కూటమిలోని సభ్యత్వ దేశాల మధ్య ఎన్నో రాజకీయ, సైద్ధాంతిక విభేదాలు ఉన్నాయి. ముఖ్యంగా చైనా భారత్ మధ్య నెలకొని ఉన్న సరిహద్దు వివాదాల వంటివి కూటమి ఐక్యతకు తూట్లు పొడుస్తున్నాయి. బ్రిక్స్ దేశాలు తమ మధ్య ఉన్న విభేదాలను పరిష్కరించుకుని, ఆర్థిక, వ్యాపార బంధాలను బలపరచుకుంటే వర్ధమాన దేశాలకు చేయూతనిచ్చేందుకు ఆస్కారం కలుగుతుంది.

## మనిషి జీవితాన్ని మార్చే శక్తి చదువుకు వుంది...

**కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు..**
**విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో ఉన్నత శిఖరాలకు ప్రభుత్వ విద్య..**
**అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చెస్ క్రీడా పై శిక్షణ ఏర్పాటు చేస్తాం..**
**తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

హైదరాబాద్ ,విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే జీవితంలో ఉన్న స్థాయికి చేరుకోగలరని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. గురువారం తిరుపతి కొర్లగుంట లోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నందు మెగా పేరెంట్స్ మీటింగ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్ ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. నేడు కార్పొరేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక వసతులతో పాటు విద్యా ప్రమాణాలు మెండుగా ఉన్నాయని కొనియాడారు. యువ నాయకులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో డొక్కా సీతమ్మ గారి నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఉచితంగా పుస్తకాలు, ఉచితంగా యూనిఫామ్, షూ లు అందిస్తున్నారని, అదేవిధంగా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద 13000 జమ చేయడం జరిగిందని తెలియజేశారు. దేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఈ విధంగా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు లేవని చెప్పారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి వచ్చానని గుర్తు చేశారు. చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు జీవితంలో కష్టాలను ఎదుర్కొనే శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. గురువులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తెలివితేటలను పెంచేందుకు త్వరలో ప్రతి పాఠశాలలో చెస్ క్రీడ పై శిక్షణ ఏర్పాటు చేస్తామని ఈ విషయాన్ని తాను విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబుకు వివరించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలకు తుడా తోపాటు తన వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని పాఠశాల అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ రవిచంద్రన్, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ రవికుమార్, పాఠశాల చైర్మన్ వాణి, ఇన్చార్జి చైర్మన్ రహంతుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేను ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటాను

**రాజీనామా చేయమని కాంగ్రెస్ హైకమాండ్ నన్ను ఆదేశించలేదు**
**శివకుమార్‌కు దారి ఇవ్వాలంటూ కాంగ్రెస్ హైకమాండ్ కోరిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు**
**ఇప్పటికే స్పష్టత ఇచ్చాను.. సీఎం సిద్ధరామయ్య**

బెంగళూర్ జూలై 10-‘నేను ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉంటాను. రాజీనామా చేయమని కాంగ్రెస్ హైకమాండ్ నన్ను ఆదేశించలేదు. నేను సీఎంగా దిగిపోయి డీకే శివకుమార్‌కు దారి ఇవ్వాలంటూ కాంగ్రెస్ హైకమాండ్ కోరిందంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ఈ విషయంపై నేను ఇప్పటికే స్పష్టత ఇచ్చాను. జులై 2న ప్రకటన కూడా చేశాను. ఆ రోజు డీకే శివకుమార్



కూడా అక్కడే ఉన్నారు. డీకే శివకుమార్ సీఎం కావాలని ఆశపడుతున్నారు. అందులో తప్పు లేదు. అయితే ప్రస్తుతానికి కుర్చీ ఖాళీగా లేదు అంటూ చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి పీఠంపై డీకే శివకుమార్ సీఎం సిద్ధరామయ్య ఇద్దరూ చెరో రెండున్నరేళ్లు ఉంటారంటూ జరుగుతున్న ప్రచారంపై కూడా సిద్ధరామయ్య స్పందించారు. ‘రెండున్నర సంవత్సరాలు అంటూ ఎప్పుడూ నిర్ణయించలేదు. అది సరైంది కూడా కాదు. ఏ నిర్ణయం తీసుకున్నా దానికి మేము కట్టుబడి ఉండాలని హైకమాండ్ చెప్పింది. మాది హైకమాండ్ పార్టీ అని మల్లికార్జున ఖర్గే కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పారు. వారు ఏం చెప్పినా మేం దాన్ని అనుసరించాలి. నేనూ అదే చేస్తున్నా. డీకే శివకుమార్ కూడా దాన్నే అనుసరిస్తారు’ అంటూ సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు. కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై ప్రతిష్టంభణ కొనసాగుతోంది. కర్ణాటకలో నాయకత్వ మార్పు ఉండదని, తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని స్వయంగా సీఎం సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ దీనిపై చర్చ మాత్రం ఆగడం లేదు. పలువురు ఎమ్మెల్యేలు బహిరంగంగానే సీఎం మార్పును కోరుకుంటూ కీలక వ్యాఖ్యలు చేస్తున్నారు. ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతు డీకే శివకుమార్‌కే ఉందంటూ ఎమ్మెల్యేలు ఒకరి తర్వాత ఒకరు మీడియా ముందుకొచ్చి చెబుతుండటంతో కర్ణాటక రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

## మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఓఊ17ను కూల్చింది రష్యానే

**యూరప్‌లోని అత్యున్నత మానవ హక్కుల కోర్టు తాజాగా సంచలన తీర్పు**

న్యూ డిల్లీ జూలై 10 ,;యూరప్‌లోని అత్యున్నత మానవ హక్కుల కోర్టు తాజాగా సంచలన తీర్పు వెలువరించింది. మలేషియా ఎయిర్‌లైన్స్ విమానం ఓఊ17ను కూల్చింది రష్యా నే అని పేర్కొంది. అంతేకాదు ఉక్రెయిన్‌లో దశాబ్ద కాలంగా మాస్కో దురాగతాలకు పాల్పడిందని ఆరోపిస్తూ కీవ్, నెదర్లాండ్స్ దాఖలు చేసిన మరో మూడు కేసుల్లో యూరోపియన్ మానవ హక్కుల కోర్టు రష్యాకు వ్యతిరేకంగా తీర్పులు వెలువరించింది. 2014, జులై 17న ఆమ్‌స్టర్‌డామ్ నుంచి కౌలాలంపూర్ వెళ్తున్న మలేషియా ఎయిర్‌లైన్స్ ఓఊ17ను ఉక్రెయిన్ భూభాగం పైనుంచి రష్యా క్షిపణిని వినియోగించి మాస్కో అనుకూల తిరుగుబాటుదారులు కూల్చేసిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో 283 మంది ప్రయాణికులు, 15 మంది సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు రష్యా నిర్మిత బక్ క్షిపణితో ఈ దాడి జరిగిందని తేల్చింది. ‘ఉద్దేశపూర్వకంగానే విమానంపై దాడి చేశారని, బహుశా అది సైనిక విమానంగా భావించి ఉండొచ్చని ఆధారాలు సూచిస్తున్నాయి’ అని స్ట్రాస్‌బర్గ్ కోర్టు తెలిపింది. ఈ ఘటనపై తన ప్రమేయాన్ని రష్యా నిరాకరించడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందని కోర్టు పేర్కొంది. ఈ విషయాన్ని మాస్కో సరిగ్గా దర్యాప్తు చేయడంలో విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు, ఉక్రెయిన్‌లో రష్యా సైన్యం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిందని కోర్టు తీవ్రంగా వ్యాఖ్యానించింది. వేలాది మంది పౌరుల మరణానికి కారణమవడమే కాకుండా, ఉక్రెయిన్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు అత్యాచారాన్ని ఒక యుద్ధ ఆయుధంగా వాడుకుందని ఆక్షేపించింది. హింస, పౌర మౌలిక సదుపాయాల ధ్వంసం, ఉక్రేనియన్ పిల్లలను అపహరించడం వంటి నేరాలకు పాల్పడిందని కోర్టు నిర్ధరించింది. ‘రష్యన్ దళాలు ఉక్రెయిన్‌లో అంతర్జాతీయ మానవతా చట్టాన్ని ఉల్లంఘించాయి. వేలాది మంది పౌరులను చంపి గాయపరిచాయి. భయాందోళనలను సృష్టించాయి’ అని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఇక కోర్టు తీర్పుపై రష్యా తీవ్రంగా స్పందించింది. ఈ తీర్పును తాము పాటించబోమని, దానికి ఎలాంటి విలువ లేదని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ కొట్టిపారేశారు. మరోవైపు, ఉక్రెయిన్ ఈ తీర్పును చారిత్రక, అపూర్వ విజయంగా అభివర్ణించింది.

## మున్సిపాలిటీల్లో హోర్డింగ్ల ఏర్పాటులో ద్వంద్వ నిబంధనలు

**హోర్డింగ్ల ఏర్పాటుపై వివరణ ఇవ్వండి**
**రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**
**Xతదుపరి విచారణ ఆగస్టు 6కు వాయిదా**

హైదరాబాద్ జూలై 10: రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో హోర్డింగ్ల ఏర్పాటులో ద్వంద్వ నిబంధనలు పాటిస్తున్నారన్న ఆరోపణలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఎంఏ యూడీ ముఖ్య కార్యదర్శి, మున్సి పల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్, అసి స్టెంట్ కమిషనర్ (ప్రకటనలు) తదితరులకు నోటీసులు జారీ చేసింది.. హైకోర్టు ఉత్తర్వుల మేరకు జీహెచ్‌ఎంసీ పరిధిలో 15 అడుగుల కంటే ఎత్తున్న అన్ని ఎస్ఈడీ హోర్డింగ్లను తొల గించాలని ప్రభుత్వం జీవో 68 జారీ చేసింది. తొల గింపు చర్యలను నిలిపివేయాలని కోరుతూ 2024, జనవరి 25 నుంచి 2025, జూన్ 26 వరకు 19సార్లు వినతిపత్రాలు సమర్పించినా అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదంటూ తెలంగాణ ఔట్ డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సహా 53 ప్రకటన సంస్థలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. కొన్ని ప్రకటన సంస్థలకు ఇచ్చిన సడలింపును తమకు అమలు చేసేలా అధికారులను ఆదేశిం చాలని కోరారు. ఈ పిటిషన్ జస్టిస్ బి. విజయ్సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ. ‘ఎంపిక చేసిన కంపెనీలకు సడలింపు ఇవ్వడం చట్ట బద్ధంగా అన్యాయం. పిటిషనర్ అసోసియేషన్, దాని సభ్యులు మున్సిపల్, రాష్ట్ర చట్టాలను కచ్చితంగా పాటిస్తున్నారు. జీహెచ్‌ఎంసీ, పట్టణ స్థానిక సంస్థలకు ప్రకటన రుసుములలో ఏటా కోట్లాది రూపాయలను చెల్లిస్తోంది. రాష్ట్రంలో లక్ష మందికి పైగా వ్యక్తులకు ఉపాధి కల్పిస్తోంది. వీరిలో కొందరికి ఒకలా.. మరికొందరికి మరోలా నిబంధనలు వర్తింపజేయడం సరికాదు. పిటిషనర్ అసోసియేషన్ ఇచ్చిన వినతిపత్రాలపై నిర్ణయం తీసుకునేలా అధికారులను ఆదేశించాలి. 15 అడు గుల కంటే ఎక్కువ ఎత్తులో హోర్డింగ్ల ఏర్పాటుకు అనధికారిక ప్రతివాదులకు ఇచ్చిన సడలింపులను పిటిషనర్లకు వర్తింపజేయాలి’ అని కోరారు. వాద నలు విన్న న్యాయమూర్తి.. తదుపరి విచారణ ఆగస్టు 6కు వాయిదా వేస్తూ ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది విచారణ వాయిదా వేశారు

## కమిషనర్ విచారణకు రాకపోతే డీజీపీని రప్పించాల్సి ఉంటుంది

**సైబరాబాద్ పోలీసులపై జాతీయ ఎస్టీ కమిషన్ సీరియస్**

హైదరాబాద్ జూలై 10, హీరో విజయ్ దేవరకొండ కేసు విచారణకు కమిషనర్ రాకుండా ఏసీపీ రావడం పట్ల జాతీయ ఎస్టీ కమిషన్ అసహనం వ్యక్తం చేసారు. ఏప్రిల్ 26వ తేదీన రెట్రో సినిమా వేడుకలో గిరిజనుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ విజయ్ దేవరకొండపై రాయదుర్గం పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. ఇదే అంశంపై జాతీయ ఎస్టీ కమిషన్ కు కూడా ఫిర్యాదు చేయడంతో, కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలో విచారణకు హాజరు కావాలని కమిషనర్ కు నోటీసులు ఇస్తే మీరెందుకు వచ్చారు, ఆ మాత్రం తెలియదా అంటూ మాదాపూర్ ఏసీపీ పట్ల హుస్సేన్ నాయక్ అసహనం వ్యక్తం చేసారు. మరో 15 రోజుల్లో హైదరాబాద్ కమిషనర్ విచారణకు హాజరు అవ్వకపోతే, డీజీపీని విచారణకు రప్పించాల్సి ఉంటుందని ఏసీపీని హెచ్చరించారు.

## తల్లిని రైతు వేదికలో వదిలేసిన నలుగురు కొడుకులు

మహబూబాబాద్ జూలై 10, (న్యూస్ పల్స్)మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని భూపతి పేట గ్రామంలో కన్న తల్లిని కాదన్న కొడుకుల ఘటన గురువారం చోటుచేసుకుంది. తల్లిని సాదలేము అంటూ రైతు వేదికలో నలుగురు కొడుకులు వదిలి పెట్టారు. నలుగురు కొడుకులకు భారంగా మారిన కన్నతల్లి రైతువేదికలో తల దాచుకుంటుంది. తేలిక పాటి చద్దరితో చలికి తట్టుకోలేక వణుకుతున్న ఆమె పరిస్థితిని చూసి స్థానికులు కొడుకులు చేసిన పని పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు.

## హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ కేసు

**ఐదుగురు అరెస్టు**

హైదరాబాద్ జూలై 10, హెచ్సీఏ అధ్యక్ష ఎన్నికల్లో జగన్మోహన్రావు నకిలీ పత్రాలు సమర్పించినట్లు పోలీసులు నిర్దారించారు. జగన్మోహన్రావు శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ పేరుతో నకిలీ పత్రాలు సృష్టించారు. గౌలీపురా క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ సి కృష్ణ యాదవ్ సంతకం ఫోర్జరీ అయింది. కృష్ణ యాదవ్ సంతకాన్ని శ్రీ చక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసినట్లు సమాచారం. ఫోర్జరీ పత్రాలను జగన్మోహన్రావుకు కవిత అందించింది. నకిలీ పత్రాలుతోనే జగన్మోహన్రావు హెచ్సీఏ అధ్యక్షుడిగా ఎన్నికైయాడు. హెచ్సీఏ నిధులు దుర్వినియోగం చేశారని జగన్ మోహన్ రావు పై అభియోగం నమోదయింది. నిధులు దుర్వినియోగంపై టి సి ఏ అధ్యక్షుడు గురువారెడ్డి సిఐడి కి ఫిర్యాదు చేసారు. దాంతొఓ సిఐడి అధికారులు దర్యాప్తు చేపట్టి హెచ్ సి ఏ లో అక్రమాలు గుర్తించారు. జగన్మోహన్రావుకు కోశాధికారి శ్రీనివాసరావు సీఈవో సునీల్ సహకరించినట్లు ఆధారాలు లభించాయి. దాంతో జగన్మోహన్రావు ,శ్రీనివాసరావు, సునీత్, రాజేంద్ర యాదవ్, కవిత అరెస్ట్ అయ్యారు.

## ఆ చిన్నారి వీడియో వైరల్

జైపూర్, జూలై 10, రాజస్థాన్‌లోని సీకార్ జిల్లాకు చెందిన ఓ విద్యార్థిని వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆమె నేతాజీ మీరు ఎంజాయ్ చేయండి? మేమూ మీతోనే ఉన్నాం అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించింది. బ్యాగ్ పట్టుకొని నీటిలో నడుస్తూ.. తన గ్రామ అభివృద్ధిపై అసహనం వ్యక్తం చేసింది. చెత్త రహదారులు, తాగునీటి కష్టాలు, విద్యుత్ అంతరాయం, పాఠశాలల్లో లోపాలు వంటి పలు కీలక సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించింది. రాజస్థాన్‌లోని సికార్ జిల్లా లక్ష్మణ్‌గఢ్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గడోడా గ్రామంలో వర్షం తర్వాత నీరు నిలిచిపోవడంతో గ్రామస్తుల పరిస్థితి అస్తవ్యస్థంగా మారింది. ఈ సమస్యను హైలైట్ చేసే వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిలో గ్రామంలోని పాఠశాలవిద్యార్థిని శివాని వరద నీటిలో వెళ్తూ స్థానిక నాయకులపై విమర్శలు గుప్పించింది. ఈ గ్రామం రాజస్థాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్‌గఢ్ నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన గోవింద్ సింగ్ దోతసార నియోజకవర్గంలో ఉంది. వీడియోలో శివాని గ్రామం దయనీయ పరిస్థితిని వివరించింది. నాయకుల అభివృద్ధి వాగ్దానాలు, తప్పుడు వాదనల ను బహిర్గతం చేసింది. శివాని తన వీడియోలో గ్రామం దయనీయ పరిస్థితిని వివరిస్తూ, ఇది మాకు వాగ్దానం చేసిన అభివృద్ధి అని చెప్పింది.

## పోలీస్ స్టేషన్ కు చేరిన కోడి పంచాయితీ

నల్లగొండ ,నకిరేకల్ మండలం గొల్లగూడెంకు చెందిన గంగమ్మ అనే వృద్ధురాలికి పెంపుడు కోడి ఉంది. ఆ కోడి ప్రతిరోజు ఆరు బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంది. గంగమ్మ ఇంటి పక్కనే ఉన్న రాకేష్ ఇంట్లోని గడ్డివాము వద్ద గింజలు తినేది. అయితే తన గడ్డివాములో గంగమ్మ కోడి గింజలు తింటుందనే ఆగ్రహంతో రాకేష్ కర్రతో కొట్టడంతో కోడి కాళ్లు విరిగిపోయాయి. తన కోడి కాళ్లు విరగొట్టిన రాకేష్ పై కేసు నమోదు చేయాలంటూ గంగమ్మ బోరున విలపిస్తూ రాత్రి నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇలాంటి గొడవలు సాధారణమే అంటూ కేసులు ఎందుకు..కోడికి ఎంత రేటో చెప్పు.. రాకేష్ తో డబ్బులు ఇప్పిస్తామని పోలీసులు చెప్పారు. నా కళ్ళముందే నా కోడిని కర్రతో కొట్టి కాళ్లు విరగొట్టాడని.. నాకు డబ్బులు వద్దు ఏమి వద్దు రాకేష్ కు శిక్ష పడాల్సిందేనంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. నా కోడికి జరిగినట్లు ఊళ్లో ఏ కోడికి జరగకూడదు అని గంగమ్మ పోలీసులతో వాగ్వాదానికి దిగింది. గంగమ్మకు సర్ది చెప్పేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా వినలేదు.

# బాబు అదిరిపోయే స్కెచ్

విజయవాడ, జూలై 10, ఏపీలో కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. మూడు పార్టీల కలయిక విషయంలో అనేక రకాల ఇబ్బందులు వస్తాయని నాయకత్వాలకు తెలుసు. అందుకే చాలా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. ఇప్పుడు తెలుగుదేశం విపక్ష ఎమ్మెల్యేలు ఉన్నచోట ఇన్చార్జిల నియామకం పై దృష్టి పెట్టింది. 11చోట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలవడంతో అక్కడ టిడిపి నాయకత్వాన్ని మరింత పటిష్టం చేయాలని చూస్తోంది. ఇంకోవైపు జనసేనతో పాటు బిజెపి గెలిచిన 29 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సైతం టిడిపి ఇన్చార్జిలను నియమించేందుకు కసరత్తు ప్రారంభించింది. అయితే ఇక్కడ ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలపై దూకుడు ప్రదర్శించకుండా.. సమన్వయంతో వ్యవహరించే వారికి ఇన్చార్జులుగా నియమించాలని చూస్తోంది. 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయాలు తీసుకుంటోంది.జనసేన తో పాటు బిజెపి గెలిచిన చోట్ల వైసిపి క్యాడర్ పెద్ద ఎత్తున చేరింది. అయితే వారితో ఎన్నికల సమయంలో ఇబ్బందులు తప్పవు. అందుకే క్షేత్రస్థాయిలో బలమున్న టిడిపి క్యాడర్ను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే టిడిపి అధినేత చంద్రబాబు మంచి ఆలోచన చేశారు. అక్కడ జనసేన, బిజెపి ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే వారికి ఇంచార్జ్ పదవులు కట్టబెట్టనున్నారు. పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో వర్మ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. అయితే అదే నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకత్వం పెద్ద ఎత్తున జనసేనలో చేరింది. వారు అప్పటి సీన్ క్రియేట్ చేసుకున్నారు. దానినే ప్రశ్నిస్తున్నారు వర్మ. అయితే అక్కడ జరుగుతున్న తప్పిదాలను సరిచేసుకునే పనిలో ఉన్నారు పవన్ కళ్యాణ్. అటువంటి పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా చూడాలన్నది చంద్రబాబు ప్లాన్. అందుకే ఆ రెండు పార్టీల ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకునే.. సమర్థవంతమైన నేతలకి అక్కడ బాధ్యతలు అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.ప్రధానంగా జనసేన ఉభయగోదావరి తో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎక్కువగా విజయం సాధించింది. ఆయా చోట్ల తెలుగుదేశం పార్టీకి బలమైన కేడర్ ఉంది. దానిని కాపాడుకోవడం ఇప్పుడు కూటమికి ఉత్తమం. జనసేన తో పాటు బిజెపికి సీట్లు కేటాయించే నియోజకవర్గాల్లో టిడిపి కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. అది పవన్ కళ్యాణ్ తో పాటు బిజెపి నాయకత్వానికి తెలుసు. అందుకే చంద్రబాబు ఆ రెండు పార్టీల నాయకత్వాలతో ఆలోచన చేస్తున్నారు. టిడిపి ఇన్చార్జ్ ల నియామకంపై కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల.. వారి సిఫారసు తోనే టిడిపి ఇన్చార్జిలను నియమించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.మూడు పార్టీల మధ్య సమన్వయ లోపంతో రాజకీయంగా లబ్ధి పొందాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టి వ్యూహంతో ఉంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన చాలామంది నేతలు కూటమి పార్టీల వైపు వెళ్లారు. వారు వచ్చే ఎన్నికల నాటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని ఒక అంచనాలు ఉన్నాయి. పేరుకే వారి కూటమి పార్టీలో చేరారు కానీ.. అక్కడ విభేదాలు సృష్టించేందుకు వెళ్లారని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి వారి విషయాన్ని ముందే గ్రహించారు సీఎం చంద్రబాబు. వారిని వలస పక్షులతో పోల్చారు. అందుకే ఇప్పుడు టిడిపి ఇన్చార్జిల నియామకంలో.. ఆ రెండు పార్టీల అభిప్రాయాలను తీసుకొనున్నారు. మూడు పార్టీల శ్రేణుల మధ్య సమన్వయ సాధనకు.. ఎటువంటి లోపాలు తలెత్తకుండా ద్వితీయ శ్రేణి నాయకులకు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వాలని చంద్రబాబు చూస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# జగన్ పర్యటనలు ఎలా మారుతున్నాయి...

తిరుపతి జూలై 10, వైసీపీ అధినేత జగన్ పర్యటనలు అంటేనే టెన్షన్ మధ్య సాగుతున్నాయి. నిజానికి ఇది కేవలం ప్రభుత్వానికి మాత్రమే కాదు స్థానిక పోలీసులకు కూడా తలనొప్పిగా తయారయింది. జగన్ జిల్లాలకు వస్తున్నారంటే పోలీసులతో పాటు సిబ్బంది కూడా భయపడిపోతున్నారు. ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని హెచ్చరికలుచేసినా బేఖాతరు చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ వివిధ వర్గాల సమస్యలపై జిల్లాలను పర్యటిస్తున్నారు. అయితే ఆయన పర్యటనలు వరసగా వివాదం అవుతుండటం, ఏదో ఒక అనుకోని ఘటనలు జరుగుతుండటంతో శాంతిభద్రతల సమస్యగా మారుతుంది. పోలీసులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జరగాల్సిన నష్టం రిగిపోతూనే ఉంది. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీకి సమస్యలను అడ్రస్ చేయడానికి ఆసక్తి చూపుతారు. అధికారంలో ఉన్నప్పుడు కనపడని సమస్యలు అధికారం లేనప్పుడు కనిపిస్తాయి. అది చంద్రబాబుకు అయినా.. జగన్ కు అయినా అంతే. కేవలం ఆంధ్రప్రదేశ్ కు మాత్రమే కాదు అన్ని రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి. ఏ మాత్రం అవకాశం ఉన్నా వెంటనే ప్రతిపక్ష నేతలు అక్కడకు వెళ్లి పరామర్శించి తాము ఉన్నామని ధైర్యం చెప్పే ప్రయత్నం చేస్తారు. నిజానికి ప్రతిపక్ష నేతలు ఎవరు ఎన్ని పర్యటనలు చేసినా ఆ సమస్యలు పరిష్కారం కావు. అధికారంలో ఉన్న పార్టీ మాత్రమే సమస్యలను పరిష్కరించేందుకు అవకాశముంటుంది. అది గిట్టుబాటు ధరలైనా? మరొకటైనా పవర్ లో ఉన్న పార్టీ స్పందిస్తేనే అనుకూలమైన నిర్ణయం వస్తుంది అది తెలిసినా ప్రజలు మాత్రం ప్రతిపక్ష నేతలు తమ వద్దకు వస్తే బాహ్య ప్రపంచానికి తెలుస్తుందని నమ్ముతారు. ఉదాహరణకు మిర్చి రైతుల సమస్యలపై గిట్టుబాటు ధరలు రావడం లేదని జగన్ గుంటూరు పర్యటనలు చేశారు. తర్వాత కొంత అధికార పార్టీలో హడావిడి కనిపించింది. ఆ సమస్య మళ్లీ ఇక కనిపించలేదు. ఇక పొగాకు కు మద్దతు ధర కల్పించాలంటూ రైతులు ఇబ్బందులు పడుతుండటంతో జగన్ పొదిల పర్యటన చేపట్టారు. తర్వాత కేంద్ర మంత్రి వచ్చి పొగాకు బోర్డును సందర్శించి వెళ్లారు. తర్వాత ఆ సమస్య పరిష్కారం అయిందో లేదో తెలియదు. ఇప్పుడు జగన్ బంగారు పాళ్యం పర్యటనలోనూ మామిడి రైతులు పరామర్శించారు. అయితే ఇది కూడా నాలుగు రోజుల తర్వాత అంతే. కానీ జగన్ పర్యటనల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కార్యకర్తలు భారీగా తరలి వస్తుండటంతో పోలీసులు అదుపు చేయలేకపోతున్నారు. పొదిలి పర్యటనలో టీడీపీ కార్యకర్తలకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ జరిగింది. జగన్ పల్నాడు



జిల్లా రెంటపాళ్ల పర్యటనలో ఒక వ్యక్తి మరణించడం కలకలం రేపింది. దీనిపై జగన్ తో పాటు పలువురిపై కేసులు కూడా నమోదయ్యాయి. ఈరోజు తాజాగా బంగారుపాళ్యం ఘటనలో కార్యకర్తలు పోలీసుల లాఠీఛార్జిలో తీవ్రంగా గాయపడ్డారు. జగన్ పర్యటనలు కొన్ని రోజుల ముందు హైటెన్షన్ మధ్య కొనసాగుతుండటంతో పోలీసులకు తలనొప్పిగా తయారయ్యాయి. అలాగని పర్యటనలకు అడ్డు చెప్పలేరు. నిబంధనలు పెట్టినా అమలు కావు. మరి మరో నాలుగేళ్లు ఇలాగే కొనసాగాల్సిందేనా? అన్న కామెంట్స్ వినపడుతున్నాయి.

జగన్ ది విధ్వంస యాత్రే : అచ్చెన్నాయుడు

జగన్ పర్యటన సినిమాసెట్టింగ్ మాదిరిగాఉందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ లేని సమస్యను సృష్టించేందుకు జగన్ పర్యటనలు చేస్తున్నారన్నారు. అన్నమయ్య జిల్లాల్లో 99 శాతం మామిడి కొనుగోళ్లు పూర్తయ్యాయన్న అచ్చెన్నాయుడు పరిష్కారం కోసం కాదు..ప్రచారం కోసమే వాళ్ల ఆరాటమని, జనసమీకరణ చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. డబ్బులు ఖర్చు పెట్టి మరీ జనాలను తీసుకొస్తున్నారని అన్నారు. ఆరు కిలోమీటర్ల దూరంలో హెలిప్యాడ్‌కు అనుమతి కావాలన్నారని, వంద మీటర్ల దూరంలో అనుమతి ఇస్తామంటే ఒప్పుకోరని తెలిపారు. హెలిప్యాడ్ దగ్గరకు వచ్చి విధ్వంసం చేస్తున్నారని అచ్చెన్నాయుడు అన్నారు. క్రిమినల్ ఆలోచనలు, సెట్టింగ్‌లతోనే ఇలాంటి కార్యక్రమాలు చేశారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. వైసీపీ నేతకు చెందిన పొలంలో పండిన మామిడి పండ్లను తెచ్చి రోడ్లపైకి పోసి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు నటించారని, జగన్ విపక్షంలో ఉండి కూడా విధ్వంసాన్ని సృష్టించేలా ప్రవర్తిస్తున్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు.


ప్రతి చోట బలప్రదర్శనే

సత్యసాయి, పల్నాడు జిల్లాల్లో ఎదురైన పరిణామాలు దృష్ట్యా చిత్తూరు పోలీసులు ముందుగానే ఆంక్షలు విధించారు. పల్నాడు జిల్లాలో జగన్ పర్యటనలో అపశృతులు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. సింగయ్య అనే వృద్ధుడు జగన్మోహన్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు కింద పడి చనిపోయాడు. మరో ఇద్దరూ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ మూలంగా చనిపోయారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్న ఆరోపణలు వచ్చాయి. అయితే ఇప్పుడు మామిడి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ జగన్మోహన్ రెడ్డి నేరుగా వారిని పరామర్శించేందుకు బయలుదేరారు. అయితే సీజన్ దాటిన తర్వాత పరామర్శ ఏమిటన్న విమర్శ వినిపిస్తోంది. కేవలం ఇది రాజకీయ కోణంలో చేస్తున్న పర్యటనగా మిగతా రాజకీయ పక్షాలు అభివర్ణిస్తున్నాయి. కానీ జగన్ ఇవేవీ పట్టించుకోలేదు.మరోవైపు నిన్ననే చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జగన్ పర్యటనలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఆదేశించారు. అలా నిబంధనలు అతిక్రమించి వ్యవహరిస్తే రౌడీషీట్ తెరుస్తామని హెచ్చరించారు. కానీ కనీస స్థాయిలో కూడా వైసిపి నేతలు దీనిని పట్టించుకోలేదు. భారీగా జన సమీకరణ చేశారు. అడుగడుగునా ఆంక్షలు అధిగమించారు. బంగారుపాళ్యంలోని మార్కెట్ యార్డులో 500 మందికి మించి ఉండకూడదని పోలీసులు తేల్చి చెప్పారు. కానీ వేలాది మంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముందుగానే మార్కెట్ యార్డులోకి చొచ్చుకొచ్చాయి. మరోవైపు భారీగా జన సమీకరణ నడుమ కాన్వాయ్ నడుస్తుండగా.. విజయానంద రెడ్డి అనే వైసీపీ నేత కింద పడిపోయారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆ ఒక్క నియోజకవర్గమేనా

విజయవాడ, జూలై 10, కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయింది. గత ఎన్నికల్లో జనసేన 21 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు నియోజకవర్గాల్లో పోటీ చేసి విజయం సాధించింది. అయితే జనసేన అధినేతగా పవన్ కళ్యాణ్ ఎన్నికలకు ముందు ఆయా నియోజకవర్గాల్లో పర్యటించి వచ్చారు. తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కూటమిలోని ఇతర పార్టీల అభ్యర్థుల తరుపున కూడా ప్రచారం చేసినప్పటికీ తన పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఎన్నికలకు ముందు పర్యటించిన జగన్ కనీసం గెలిచి ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ నియోజకవర్గాలకు వెళ్లడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. 21 శాసనసభ నియోజకవర్గాల్లో జనసేన ఎమ్మెల్యేలు ఉంటే కనీసం అక్కడ పర్యటించేందుకు కూడా పవన్ కళ్యాణ్ కు తీరికలేదా? అని ప్రశ్నిస్తున్నారు. తాము ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజక వర్గాల్లో అధికారులు తమ మాట వినడం లేదని, అక్కడ టీడీపీ ఇన్ ఛార్జుల మాటే చెల్లుబాటు అవుతుందని, తమను అధికారంలో ఉన్న వారిగా అధికారులు కూడా పరిగణించడం లేదని ఎమ్మెల్యేలు మొత్తుకుంటున్నా అటు వైపు జనసేనాని చూడకపోవడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. కనీసం హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు సాధించిన తన విజయానికి కారణమైన నియోజకవర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు కూడా పవన్ కళ్యాణ్ సమయాన్ని వెచ్చించకపోవడంపై నేతలు నిరాశ చెందుతున్నారు. స్థానిక కార్యకర్తలు కూడా పవన్ కళ్యాణ్ ను ఎప్పుడు నియోజకవర్గానికి తీసుకువస్తారని ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంలో తమ నియోజకవర్గాల్లో పేరుకుపోయిన సమస్యలను చెప్పుకుందామంటే పవన్ కళ్యాణ్ కనీసం ఇటు వైపు చూడకపోవడమేంటన్నది ఎమ్మెల్యేలు కూడా నిరాశ చెందుతున్నారు. పవన్ కళ్యాణ్ తమ నియోజకవర్గానికి ఒకసారి వచ్చి ప్రజలతో కలిసి బహిరంగ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వం ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని కూడా వివరిస్తే బాగుంటుందని చెబుతున్నారు. ప్రజల్లో పవన్ కళ్యాణ్ నోటి ద్వారా వచ్చే మాటలకు ఎక్కువ విశ్వసనీయత ఉంటుందని, తాము మరోసారి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నా, మరొకసారి ఈ నియోజకవర్గం నుంచి గెలవాలన్నా పవన్ పర్యటనలను నియోజకవర్గాల్లో చేయాలని ఎమ్మెల్యేలు కోరుతున్నారు. షూటింగ్ లవల్లనేనంటూ అసలు తాను ప్రాతినిధ్యం వహించిన పిఠాపురం నియోజకవర్గానికే పవన్ కళ్యాణ్ చుట్టపు చూపుగా వచ్చిపోతున్నారని, ఇక 20 నియోజకవర్గాల్లో ఎలా పర్యటిస్తారని కొందరు సోషల్ మీడియాలో సెటైర్లు వేస్తున్నారు. అయితే పవన్ కళ్యాణ్ జిల్లాల పర్యటన ఆయన గతంలో అంగీకరించిన సినిమాల షూటింగ్ ల కారణంగా వాయిదా పడుతూ వస్తుందని, త్వరలోనే రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించడానికి ప్లాన్ చే?స్తున్నారని పార్టీ వర్గాలు చెబుతు న్నాయి.

# వేమిరెడ్డికి కలిసి రాని రాజకీయాలు



నెల్లూరు, జూలై 10,నెల్లూరు జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబానికి ప్రత్యేకత ఉంది. ఆయన రాజకీయాల్లోకి రాకముందు నుంచి స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు. నెల్లూరు జిల్లాల్లో అనేక గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించడమే కాకుండా ఆరోగ్యం విషయంలో కూడా ప్రజలకు అండగా నిలిచే కుటుంబంగా పేరు తెచ్చుకుంది. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయన చేస్తున్న సేవలు, చేసిన పనులు ఆయనకు మంచి పేరును తెచ్చి పెట్టాయి. అలాంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత మాత్రమే బద్నాం అవుతుంది. రాజకీయాల్లోకి వస్తే అంతే. ఎంత సేవ చేసినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వేమిరెడ్డి కాదు.. ఎంతటి వారికైనా విమర్శలు తప్పవు.అలాంటి పరిస్థితుల్లోనే ప్రస్తుతం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబం ఉంది. రాజకీయాల్లోకి రాకముందు నెల్లూరు జిల్లాకు మాత్రమే వీరు సుపరిచితం. ఆర్థికంగా బలమైన కుటుంబం కావడం, చేయి చాచిన వారికి లేదనకుండా గుప్త దానాలు చేయడం వేమిరెడ్డి కుటుంబానికి అలవాటు. అలాంటిది సహజంగానే డబ్బు ఎక్కువై, సేవా నిరతితో జనానికి దగ్గర కావడంతో రాజకీయాల్లోకి రావాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆకాంక్ష తొలుత వైసీపీ నెరవేర్చింది. ఆర్థికంగా బలవంతుడైన, సామాజికవర్గంగా శక్తివంతుడైన వేమిరెడ్డిని తొలుత వైసీపీ గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా చేసింది. అయితే 2024 ఎన్నికలకు ముందుకు వేమిరెడ్డికి రాజకీయాలపై మరింత మక్కువ పెరిగింది.నెల్లూరు జిల్లాపై తన దైన ముద్ర ఉండాలని, తాను శాసించాలని భావించారు. అందుకే కొన్ని సీట్లు ఆశించారు. కానీ జగన్ మాత్రం అందుకు అంగీకరించలేదు. దీంతో ఆయన వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వెళ్లారు. నిజానికి నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు బలమైన నేత టీడీపీ నేత ఎవరూ లేరు. నెల్లూరు జిల్లా వైసీపీ?కి కంచుకోట కావడంతో ఆ పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవడం కష్టంగా మారింది. 2024 ఎన్నికలకు ముందు వరకూ నెల్లూరు పార్లమెంటు స్థానం నుంచి పోటీ చేయాల్సిందిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని పార్టీ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇందుకు సోమరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సుముఖత వ్యక్తం చేయలేదు. తాను మరోసారి సర్వేపల్లి నుంచి పోటీ చేస్తానని ఆయన చెప్పడంతో పార్లమెంటు అభ్యర్థి కోసం టీడీపీకి పెద్ద సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో వేమిరెడ్డి రాక పార్టీకి ప్లస్ అయింది.టీడీపీలోకి వస్తూనే తాను నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ సభ్యుడిగా పోటీ చేశారు. వేమిరెడ్డి సతీమణి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం నుంచి శాసనసభకు పోటీ చేశారు. నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ సూపర్ విక్టరీని సాధించింది. ఇద్దరూ గెలిచారు. అప్పటి నుంచి వేమిరెడ్డి కుటుంబంపై వివాదాలు ప్రారంభమయ్యాయి. అప్పటి వరకూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లే కుటుంబం వీధిలోకి రావడానికి రాజకీయాలే కారణమన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. రాజకీయాల్లో ఉంటే ప్రత్యర్థులు వ్యక్తిగత దూషణలకు కూడా వెనుకాడరు. రాజకీయాలు ఒక బురద అని తెలిసి కూడా అందులో కాలు మోపడమే వేమిరెడ్డి కుటుంబం చేసిన తప్పులా కనిపిస్తుంది. మరి ఆ బురదను కడుక్కోవాలే తప్ప మరేమీ చేయలేని పరిస్థితి ఎవరికైనా ఉ ంటుంది.

# సచివాలయం దగ్గర స్మార్ట్ ఎంట్రీ...

విజయవాడ, జూలై 10,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో టెక్నాలజీని మరింతగా పెంచుతున్నారు. అమరావతి సచివాలయంలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు సరికొత్త విధానం తీసుకువస్తున్నారు. ఉద్యోగులు, సందర్శకులకు స్మార్ట్ కార్డులు, క్యూఆర్ కోడ్‌లు, ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్లను ప్రవేశపెడుతున్నారు. దీని ద్వారా ఎవరు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారనే వివరాలు నమోదవుతాయి. ఈ కొత్త టెక్నాలజీతో సచివాలయంలోకి అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని అరికట్టవచ్చు. ఇంతకీ ఈ టెక్నాలజీ ఎలా పనిచేస్తుందో తెలుసా?ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి టెక్నాలజీని పాలనలో భాగం చేస్తున్నారు. రాజధాని అమరావతిలో ఉన్న సచివాలయంలో భద్రతను కట్టుదిట్టం చేసేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై సచివాలయానికి వచ్చే ఉద్యోగులు, సందర్శకులు, వాహనాలను స్మార్ట్ కార్డులు, క్యూఆర్ కోడ్ స్లిప్పులు, ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్ల ద్వారా అనుమతించనున్నారు..

సచివాలయం ప్రవేశ ద్వారం దగ్గర సెక్యూరిటీ రూంలో పరికరాలు ఏర్పాటు చేస్తున్నారు. వారంలో ఈ పనులు పూర్తి చేస్తారు.. ఇకపై సచివాలయంలోకి ఎవరు వస్తున్నారు, ఎప్పుడు వెళ్తున్నారు అనే వివరాలను నమోదవుతాయి.అమరావతి సచివాలయానికి అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు వస్తుంటారు.. అలాగే సందర్శకులు కూడా వస్తారు. ఉద్యోగులు, అధికారులు, జర్నలిస్టులు ప్రభుత్వం ఇచ్చిన ఐడీ కార్డులను చూపించి లోపలికి వెళ్ళేవారు. ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా మ్యాగ్నెటిక్ స్ట్రిప్ ఉన్న స్మార్ట్ కార్డులను ఇస్తోంది.. ఈ స్మార్ట్ కార్డును జస్ట్ అలా స్కాన్ చేయగానే గేట్లు ఆటోమేటిక్‌గా తెరుచుకుంటాయి.. ఎవరు లోపలికి వచ్చారు, ఎవరు బయటకు వెళ్లాలో వివరాలు నమోదవుతాయి. ఇలా స్కాన్ చేసిన సమయంలో డేటా బేస్‌లోని వివరాతో గేట్లు తెరుచుకుంటాయి. ఈ మేరకు ఈ స్మార్ట్ కార్డుల వ్యవస్థ బాధ్యతను బెంగళూరుకు చెందిన ‘సత్యాలజీ’ అనే సంస్థకు అప్పగించారు.సచివాలయానికి వాహనాల్లో వచ్చే ఉద్యోగులకు, సిబ్బందికి ఆర్ఎఫ్ఐడీ స్టిక్కర్ ఇస్తారు. వాహనం ముందు ఈ స్టిక్కర్‌ను అతికించి.. గేటు దగ్గర ఉన్న స్కానర్ స్కాన్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు.. అది స్కాన్ చేయగానే గేట్లు తెరుచుకుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ఫాస్ట్‌ట్యాగ్ లాగా పనిచేస్తుంది. సచివాలయానికి వచ్చే ఉద్యోగుల వాహనాల నంబర్లను కూడా ఈ మేరకు డేటాబేస్‌లో నమోదు చేస్తారు.

# ప్రసన్నకుమార్ రెడ్డిపై వరుస కేసులు

నెల్లూరు, జూలై 10, కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదైంది. మరోవైపు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి సైతం ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ మహిళా సమాజం తరపున వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి సంఘీభావం తెలిపారు. మహిళలను కించపరిచే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భువనేశ్వరి కోరారు.నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదైంది. కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మీద పోలీసులు కేసు నమోదు చేశారు. ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా నెల్లూరు జిల్లా కోవూరు పోలీసులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్‌లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. త్వరలోనే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని విచారణకు రావాలంటూ నోటీసులు జారీ చేసే అవకాశం ఉందికోవూరు నియోజకవర్గంలోని పడుగుపాడులో జరిగిన వైసీపీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి.. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అనంతరం సోమవారం రాత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై కొంతమంది దాడి చేశారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై కొందరు మూకుమ్మడిగా దాడి చేసి కారు, ఇంట్లోని ఫర్నిచర్, కుర్చీలను విరగ్గొట్టారు. ఈ పరిణామాల నేపథ్యంలోనే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై టీడీపీ నేతలు మండిపడుతున్నారు. ఆయన వ్యాఖ్యలను నిరసిస్తూ మహిళా కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేశారు. తాజాగా ఓ మహిళ ఫిర్యాదు ఆధారంగా కోవూరు పోలీసులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మీద కేసు నమోదు చేశారు. త్వరలోనే విచారణకు పిలిచే అవకాశం ఉంది.నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి.. నారా భువనేశ్వరి స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు.” కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిపై చేసిన అవమానకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ కఠినమైన సమయంలో ప్రశాంతి రెడ్డి గారికి సంఘీభావం ప్రకటిస్తున్నాను. మహిళల వ్యక్తిత్వ హననం చేసే విధంగా వారు తరుచూ చేస్తున్న వ్యాఖ్యలు మహిళా సమాజంపై వారి అభిప్రాయాలు ఏంటో తెలియజేస్తున్నాయి. ఇలాంటి పోకడలను మహిళా లోకం ఎన్నటికీ క్షమించదు. “”రాజధాని రైతుల ఉద్యమ సమయంలో కావచ్చు, అమరావతి ప్రాంత మహిళలపై కావచ్చు. గతంలో ఇలాంటి దాడులు, వ్యాఖ్యలే చేశారు. అయితే స్త్రీలను ఇలాంటి పోకడల ద్వారా బలహీన పరచాలనే ప్రయత్నాలు ఫలించవు. నేటి తరం మహిళలు వీటిని తట్టుకుని మరింత దృఢంగా ముందుకు సాగుతారు అనడంలో సందేహం లేదు. అవమానకరమైన వ్యాఖ్యలు, ఆత్మగౌరవం దెబ్బతీసే చర్యలతో మహిళల విలువను, స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. స్త్రీలను గౌరవించే మన సంస్కృతిలో, దానిని దెబ్బతీసే ఏ ప్రయత్నాన్నైనా అందరూ తిప్పికొట్టాలి. ఈరోజు, రేపు, ఎప్పుడైనా సరే, స్త్రీలను కించపరిచే, నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే చర్యలను ఐక్యంగా ఎదిరించి మరింత బలంగా నిలబడదాం” అంటూ నారా భువనేశ్వరి ట్వీట్ చేశారు

# రక్తపోటును తగ్గించి.. గుండె ఆరోగ్యాన్ని పెంచే సూపర్ టీ !



మందారం చెట్టు పూలు అందమైన రంగులతో ప్రసిద్ధి పొందినవి మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన గుణాలను కూడా కలిగి ఉన్నాయి. మందారం పువ్వు నుంచి తయారయ్యే మందారం టీ అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది ప్రాచీన ఆయుర్వేద, చైనీస్ వైద్య విధానాల్లో కూడా ఉపయోగించబడింది. మందారం టీ, దాని రుచికరమైన ఆమ్లత్వంతో పాటు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఇది కేవలం ఒక పానీయం మాత్రమే కాదు, ఒక ఆయుర్వేద ఔషధం కూడా. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, మరియు ఇతర పోషకాలు శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ఇప్పుడు ఈ టీ తాగడం ద్వారా కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను పరిశీలిద్దాం: "అవోకాడోను ఆహారంలో చేర్చుకుంటున్నారా? ఒక్కసారి వీటిని దృష్టిలో పెట్టుకోవాల్సిందే.!" 1. రక్తపోటు నియంత్రణ మందారం టీ రక్తపోటును తగ్గించే గుణాలను కలిగి ఉంది. దీనిలో ఉండే యాంటీహైపర్టెన్సివ్ లక్షణాలు, రక్తపోటు స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. అనేక పరిశోధనలు మందారం టీ తాగడం వల్ల రక్తపోటు నియంత్రణ సులభం అవుతుందని నిరూపించాయి. 2. గుండె ఆరోగ్యం ఈ టీ లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల గుండెకు చాలా మంచిది. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. హృదయ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. 3. బరువు తగ్గడం మందారం టీ జీవక్రియను వేగవంతం చేసి, కొవ్వు కణాలను కరిగించడానికి సహాయపడుతుంది. ఇది మటాబాలిజంను పెంచి, శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలను తగ్గించడానికి సహాయపడతాయి. "ఖాళీ కడుపుతో ఈ పండ్లు తింటున్నారా? .. అయితే తిప్పలే..!! " 4. డయాబెటిస్‌ను నియంత్రిస్తుంది ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి సహాయపడుతుంది. మందారం పువ్వులో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్రీ రాడికల్స్ కారణంగా జరిగే కణాల నష్టాన్ని తగ్గిస్తాయి. ఇది వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. 5. జీర్ణవ్యవస్థ మెరుగుదల మందారం టీ జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడుతుంది. ఇది ప్రేగుల శుభ్రతను మెరుగుపరచి, జీర్ణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది.ఇది కాలేయంలో కొవ్వు పేరుకుపోవడాన్ని నిరోధిస్తుంది. మందారం టీని గుండ్రంగా తాగడం ద్వారా మలమూత్ర సమస్యలు తగ్గుతాయి. ఇది శరీరానికి డీటాక్సిఫికేషన్ చేస్తుంది. 6. ఇమ్యూనిటీ పెంపు దీనిలో విటమిన్ అ శాతం ఎక్కువగా ఉండడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరాన్ని వైరల్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించడంలో కీలకంగా ఉంటుంది. మందారం టీ జీవక్రియను వేగవంతం చేసి, కొవ్వు కణాలను కరిగించడానికి సహాయపడుతుంది. "మధుమేహం ఉన్నవారు ఉడికించిన చిలగడదుంపలు తినొచ్చా?. " 7. చర్మ ఆరోగ్యం మందారం టీ చర్మం మెరిసిపోవడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షించి, ఆరోగ్యవంతమైన మరియు తేజోవంతమైన చర్మాన్ని అందిస్తాయి. 8. ఒత్తిడి తగ్గింపు ఈ టీ తాగడం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది సహజమైన నరాల శాంతికారకంగా పనిచేస్తుంది, రాత్రిళ్లు మంచి నిద్ర కోసం ఇది ఉపయోగపడుతుంది. 9. హార్మోన్ల సమతుల్యత మందారం టీ మహిళల హార్మోన్ల సమతుల్యతను కాపాడడంలో సహాయపడుతుంది. మాసికధర్మం సమస్యల వల్ల కలిగే అసౌకర్యాలను తగ్గించడంలో కూడా ఇది సహాయపడుతుంది. తయారీ విధానం మందారం టీ తయారు చేయడం చాలా సులభం. ఒక కప్పు నీళ్లలో మందారం పువ్వులను మరిగించాలి. సుమారు 5 నిమిషాల పాటు దాన్ని ఆవిరి రాకుండా మూతపెట్టి ఉంచాలి. తరువాత దాన్ని ఫిల్టర్ చేసి, రుచికి తేనె కలుపుకోవచ్చు. అయితే మందారం టీని అధిక పరిమాణంలో తీసుకోవడం మంచి కాదు. గర్భిణీ మహిళలు లేదా మందులు తీసుకుంటున్న వారు డాక్టర్ సలహా తీసుకోవాలి. మందారం టీ తాగడం ద్వారా మీరు ఆరోగ్యంగా,ఉల్లాసం గా ఉండవచ్చు. ఫలితాల కోసం ఇది ఆరోగ్యకరమైన జీవన శైలిలో భాగంగా మిళితమవ్వాలి.

# బంగాళదుంపతో చేసిన సమోసా తింటున్నారా?

సమోసా అంటే వినగానే నోరూరించే భారతీయ స్నాక్‌గా ప్రసిద్ధి చెందింది. ఇందులో ప్రధానంగా బంగాళదుంప, మసాలాలు, మరియు మైదా పిండి పుట్టు ఉపయోగించబడతాయి. బంగాళదుంపతో చేసిన సమోసా అంటే ఎవరికైనా నోరూరించే స్నాక్. క్రిస్పీ కవర్‌లో మసాలాదారు బంగాళదుంప స్టఫింగ్ అద్భుతమైన కలయిక. అయితే, రోజూ తినే ఆహారంలో భాగంగా సమోసాను ఎంచుకోవడం ఎలాంటి ప్రభావం చూపుతుంది? దీని గురించి మనం వివరంగా తెలుసుకుందాం. సమోసాల చరిత్ర: సమోసాల మూలాలు పర్షియా లేదా ఆధునిక ఇరాన్‌కు చెందినవిగా భావిస్తారు. భారతదేశంలో మొఘల్ రాజుల కాలంలో సమోసాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఆ తర్వాత భారతీయ రుచికి అనుగుణంగా మార్పులు చేర్పులు జరిపి, ఇప్పుడు సమోసాలు భారతీయ వంటకాలలో ఒక భాగంగా మారిపోయాయి. "చింతచిగురు చికెన్ తింటున్నారా?" సమోసాలోని పోషక విలువలు, ప్రయోజనాలు: సమోసా చాలా రుచికరమైన స్నాక్. ఇది చాలా మందికి ఇష్టమైన ఆహారం. బంగాళదుంపల వల్ల సమోసాలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందిస్తాయి. ఈ సమోసాను వేయించడం వల్ల కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. అధిక కొవ్వులు బరువు పెరగడానికి కారణమవుతాయి. దీనిలో ప్రోటీన్లు తక్కువగా ఉంటాయి. బంగాళదుంపల్లో కొన్ని విటమిన్లు , ఖనిజాలు ఉంటాయి. అయితే, వేయించే ప్రక్రియలో చాలా వరకు నాశనమవుతాయి. సమోసా తినడం వల్ల కలిగే అప్రయోజనాలు: సమోసాలో కొవ్వు మరియు కేలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు పెరగడానికి దారితీస్తుంది. సమోసాలోని కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. దీర్ఘకాలంలో మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. దీనిలో అధిక కొవ్వు పదార్థాలు హృదయ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. ఎక్కువగా మసాలా ఉండే సమోసా జీర్ణ సమస్యలకు కారణమవుతుంది. సమోసాలో అవసరమైన పోషకాలు తక్కువగా ఉంటాయి. దీర్ఘకాలంలో ఇది పోషకలోపానికి దారితీస్తుంది. అంతే కాకుండా సమోసా పుట్టు సాధారణంగా మైదాతో తయారు చేస్తారు. మైదా జీర్ణవ్యవస్థకు సహజమైనది కాకపోవడం వల్ల దీన్ని తరచూ తినడం మానవ ఆరోగ్యానికి హానికరం. సమోసాలో ఉపయోగించే నూనెలు ఒఆఒ (ఖరాబైన కొలెస్ట్రాల్)ను పెంచే అవకాశాలు ఉన్నాయి, ఇది హృదయ సంబంధిత సమస్యలకు దారితీస్తుంది ఎవరు గెలిచారో చూడండి ।ానివతినిటతిజీ ఎవశ్రీబీణబీ 5 5 ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు: బంగాళదుంపలతో పాటు కూరగాయలను కలిపి స్టఫింగ్ చేస్తే పోషక విలువలు పెరుగుతాయి. గోధుమ పిండి బదులు మొక్కజొన్న పిండితో చేసినవి ఆరోగ్యకరంగా ఉంటాయి. వేయించిన బదులు బేక్ చేస్తే కొవ్వు తగ్గుతుంది. "మేక గుండెకాయను ఎప్పుడైనా తిన్నారా?" బంగాళదుంప సమోసా చాలా రుచికరమైన స్నాక్ అయినప్పటికీ, దీనిని తరచూ తినడం ఆరోగ్యానికి హానికరం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం, సమోసాకు బదులుగా కూరగాయలు, పండ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం మంచిది. ఏదైనా ఆహారాన్ని మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం సమతుల ఆహారాన్ని తీసుకోవాలి. ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, ఆహార నిపుణుడిని సంప్రదించడం మంచిది.



# లోబీపీ ఎందుకు వస్తుంది? తగ్గాలంటే ఏం చేయాలి?

లోబీపీ లేదా హైపోటెన్షన్ అనేది రక్తపోటు స్థాయి సాధారణ పరిమితుల కంటే తక్కువగా ఉంటే ఏర్పడే పరిస్థితి. ఇది చాలా మందిలో కనిపించే సమస్య. సాధారణ రక్తపోటు 120/80 ఎఎఊణ గా ఉంటుంది. దీనిలో 90/60 ఎఎఊణ కంటే తక్కువగా ఉంటే దానిని లోబీపీగా పరిగణిస్తారు. ఇది కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే ప్రమాదం కలిగిస్తుంది. లోబీపీకి కారణాలు శరీరంలో తగినంత నీరు లేకపోవడం వల్ల డీహైడ్రేషన్‌ను దారితీస్తుంది. దీని వల్ల రక్తపోటు తగ్గిపోతుంది. పోషక లోపాలు కూడా లోబీపీకి కారణమవుతాయి. ముఖ్యంగా ఐరన్, విటమిన్ ః12, ఫోలిక్ యాసిడ్ తక్కువగా ఉండడం వల్ల రక్తహీనత, దాంతోపాటు లోబీపీ కూడా వస్తుంది. ఆకస్మికంగా నిల్చోవడం లేదా శరీర ద్రవాలు తగ్గించడం వల్ల రక్తప్రసరణలో లోపం కలుగుతుంది. క్షతగాత్రం లేదా శస్త్రచికిత్సల వల్ల అధిక రక్తనష్టం జరిగితే రక్తపోటు పడిపోతుంది. థైరాయిడ్ సమస్యల వల్ల లేదా అడ్రినల్ గ్రంధి సరిగా పనిచేయకపోవడం వల్ల లోబీపీ కలగవచ్చు. కొన్ని రకాల మందులు, డయూరెటిక్ మందులు తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది. "బీరకాయలతో ఆరోగ్యానికి బోలెడు లాభాలు!" లోబీపీ లక్షణాలు లోబీపీ వల్ల ప్రధానంగా తల తిరుగడం, అలసట, మగత, గుండె వేగం తగ్గడం , బలహీనత, చల్లగా ఉండే చర్మం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చెమటలు పట్టడం , వికారం, వాంతులు , అపస్మారం స్థితిలోకి వెళ్లడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. లోబీపీ తగ్గించడానికి చర్యలు లోబీపీ ఉన్నవారు రోజుకు 8-10 గ్లాసుల నీరు తాగడం చాలా ముఖ్యం. సోడియం తక్కువగా ఉన్నప్పుడు రక్తపోటు తగ్గుతుంది. లావణ్యం అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు ఎక్కువగా తినండం మంచిది. చల్లని పరిస్థితుల్లో లేదా అలసట అనిపించినప్పుడు వేడి కాఫీ తాగడం ఉపశమనం కలిగిస్తుంది.

# నెల రోజులు ఉదయాన్నే ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు తాగితే?

కరివేపాకులో విటమిన్ సి, విటమిన్ ఎ, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తిని పెంచుతాయి, ఎముకలను బలపరుస్తాయి , రక్తాన్ని శుద్ధి చేస్తాయి . కరివేపాకు నీరు అనేది ఆరోగ్యకరమైన అనేక గుణాలను కలిగి ఉంటుంది. ప్రతి రోజూ ఖాళీ కడుపుతో దీన్ని త్రాగడం ద్వారా శరీరానికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. శరీరంలో వివిధ రకాల సమస్యలను తొలగించి, ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. 1. జీర్ణవ్యవస్థకు మేలు: కరివేపాకు నీరు జీర్ణ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. ఇది గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించి, పౌష్టికాంశాలను శరీరానికి సులభంగా అందనివ్వడంలో సహాయపడుతుంది. కరివేపాకులో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరచడంలో సహాయపడుతుంది. "లోబీపీ ఎందుకు వస్తుంది? తగ్గాలంటే ఏం చేయాలి? " 2. లివర్ డిటాక్సిఫికేషన్: కరివేపాకులో ఉండే న్యూట్రియంట్లు లివర్‌ను డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. ఇది లివర్‌ను శక్తివంతంగా ఉంచుతుంది మరియు వృథా పదార్థాలను శరీరం నుండి బయటకు పంపిస్తుంది. 3. బరువు తగ్గడానికి: ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు త్రాగడం ద్వారా శరీరంలో మెటబాలిజం పెరుగుతుంది. ఇది కొవ్వు పెరుగుదలను నియంత్రిస్తుంది మరియు శరీరంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేస్తుంది. 4. రక్తం శుభ్రపరచడం: కరివేపాకు నీరు రక్తాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇది శరీరంలో విషతుల్య పదార్థాలను తొలగించి చర్మానికి మెరుగైన ఆరోగ్యాన్ని అందిస్తుంది. "ఉసిరికాయను తేనెలో నానబెట్టి ఉదయాన్నే తింటే?" 5. షుగర్ నియంత్రణ: డయాబెటిక్ వ్యక్తుల కోసం ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కరివేపాకులో ఉండే సహజ మూలికా గుణాలు రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో ఉపయోగపడతాయి. 6. జుట్టు ఆరోగ్యం: కరివేపాకులో ఉండే ప్రోటీన్లు మరియు విటమిన్లు జుట్టు వృద్ధికి సహాయపడతాయి. కరివేపాకు నీరు త్రాగడం ద్వారా జుట్టు నల్లగా, ఆరోగ్యంగా మారుతుంది. 7. హృదయ ఆరోగ్యం: కరివేపాకు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది గుండెపోటు వంటి సమస్యలను నివారించడంలో ఉపకరిస్తుంది. "మేక గుండెకాయను ఎప్పుడైనా తిన్నారా?" కరివేపాకు నీరు తయారీ విధానం: కొన్ని తాజా కరివేపాకు ఆకులను తీసుకుని శుభ్రంగా కడగాలి. నీటిలో వడగట్టి బాగా మరిగించండి. నీటిని గోరువెచ్చగా చేసి ఖాళీ కడుపుతో త్రాగండి. ఖాళీ కడుపుతో కరివేపాకు నీరు త్రాగడం ఒక సహజ మరియు సురక్షితమైన ఆరోగ్య పద్ధతి. ఇది శరీరానికి ఆంతరంగికంగా శక్తిని అందించి, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. అధికంగా కరివేపాకు నీరు తాగడం వల్ల కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మితంగా తాగడం మంచిది. దీన్ని తరచూ ఉపయోగించే ముందు వైద్యనిపుణుడిని సంప్రదించడం మంచిది.





# అవోకాడోను ఆహారంలో చేర్చుకుంటున్నారా? ఒక్కసారి వీటిని దృష్టిలో పెట్టుకోవాల్సిందే.!

అవోకాడో, "సూపర్ ఫుడ్"గా ప్రసిద్ధి చెందిన ఫలంగా, పోషకాలతో నిండిన అద్భుతమైన పండు. దీన్ని వెన్నపండు. దీనిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, మినరల్స్, ఫైబర్ అధిరంగా ఉంటాయి. దీన్ని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందించవచ్చు. 1. గుండె ఆరోగ్యానికి మేలు అవోకాడోలో ఉండే మోనోసేచురేటెడ్ ఫ్యాట్స్ (ముఖ్యంగా ఒలిక్ ఆమ్లం) హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ (ఒఆఒ) స్థాయులను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ ను పెంచడంలో సహాయపడతాయి. అలాగే, పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో మేలు చేస్తుంది.కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?"కొబ్బరి నీళ్లలో కొద్దిగా ఉప్పు కలిపి తాగితే శరీరానికి ఏమవుతుందో తెలుసా?". జీర్ణవ్యవస్థకు సహాయపడుతుందిఅవోకాడోలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను పటిష్టం చేస్తుంది. ఇది మలబద్ధకం సమస్యను తగ్గించడమే కాకుండా, ప్రొబయోటిక్స్‌ను ప్రోత్సహించే మైనరల్స్‌ను అందిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది3. చర్మం, జుట్టు ఆరోగ్యం కోసంఈ పండులో ఉండే విటమిన్ ఇ మరియు అ, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి చర్మానికి తేలికైన మృదుత్వాన్ని అందించడంలో, వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే, జుట్టు రాలడాన్ని నియంత్రించి, జుట్టుకు మెరుపు తెస్తాయి. 4. కంటి ఆరోగ్యం మెరుగుపరుస్తుందిఅవోకాడోలోని ల్యూటిన్ మరియు జియాక్సాంతిన్ అనే ఫైటోకెమికల్స్ కంటి ఆరోగ్యం కోసం అత్యంత ముఖ్యమైనవి. ఇవి కంటి కంటర్రం మరియు వయసుతో వచ్చే మాక్యులర్ డిజెనరేషన్ సమస్యలను నివారించగలవు.ఒనీనిణ ఒతిటవ: పెళ్లి, బీరుపై 105 ఏళ్ల బామ్మ కీలక కామెంట్స్.. లాంగ్ లైఫ్ సీక్రెట్స్ రివీల్"ఒనీనిణ ఒతిటవ: పెళ్లి, బీరుపై 105 ఏళ్ల బామ్మ కీలక కామెంట్స్.. లాంగ్ లైఫ్ సీక్రెట్స్ రివీల్". బరువు తగ్గడంఅవోకాడో తినడం శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వులను అందించడమే కాకుండా, తృప్తిని కలిగించి భోజనం తినే కోరికను తగ్గిస్తుంది. ఇది బరువు నియంత్రణకు ఉపయోగపడుతుంది. 6. ఎముకల బలాన్ని పెంచుతుందిఇందులో ఉండే విటమిన్ ఐ, క్యాల్షియం శరీరంలో మెరుగ్గా గ్రహించబడేందుకు సహాయపడుతుంది. ఇది ఎముకల బలాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. 7. గర్భిణీ స్త్రీల ఆరోగ్యానికి మేలుఅవోకాడోలోని ఫోలేట్ (విటమిన్ ః9) గర్భిణీ స్త్రీల కోసం అత్యంత ముఖ్యమైన పోషకం. ఇది పిండం ఆరోగ్యం మరియు మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది.అమ్మ బాబోయ్.. టూత్‌పేస్టు వాడితే ఇన్ని అనర్థాలా? "అమ్మ బాబోయ్.. టూత్‌పేస్టు వాడితే ఇన్ని అనర్థాలా? "8. డయాబెటిస్ నియంత్రణఅవోకాడోలో ఉండే ఫైబర్ మరియు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి, ఇది డయాబెటిక్ రోగులకు ఎంతో మేలు చేస్తుంది.అవోకాడోను తీసుకునే సరైన విధానంఅవకాడోను సలాడ్స్‌లో కలిపి తీసుకోవచ్చు. స్మూతీల్లో, టోస్ట్ లేదా శాండ్‌విచ్‌లో మకాణంగా ఉపయోగించుకోచ్చు. అవోకాడోను మెత్తగా చేసి, ఉప్పు, మిరియాలు, లైమ్ రసం, మరియు ఇతర మసాలాలతో కలిపి గ్వాకామోలే తయారు చేసుకోవచ్చు. అవోకాడో అధికంగా తీసుకోవడం కొన్నిసార్లు వెయిట్ గెయిన్ లేదా జీర్ణ సంబంధిత సమస్యలకు కారణమవుతుందని, మితంగా తీసుకోవడం మంచిది.





# సినిమా



# నా దృష్టి అంతా కూలీ సక్సెస్‌పైనే

## దర్శకుడు లోకేశ్ కనగరాజ్ భావోద్వేగం




కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా, యంగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'ఆగస్ట్ 14న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ సినిమాపై, అభిమానులో అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ సినిమాలో రజనీకాంత్ ఓ మాస్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నారు. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, ఇప్పటికే రిలీజ్ అయిన టైటిల్ రివీల్ వీడియోలో రజిని లుక్ సంచలనంగా మారింది. ఇక తాజాగా లోకేశ్ చేసిన వ్యాఖ్యలు భావోద్వేగానికి లోనయ్యేలా ఉన్నాయి. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన లోకేశ్ కనగరాజ్.. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టి.. నేను పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రజంట్ నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైం లో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లయంగా పనిచేశాను' అంటూ తెలిపారు. ఇక 'కూలీ' కోసం లోకేశ్ కనగరాజ్ చేసిన త్యాగం, అతని డెడికేషన్ చూసిన తర్వాత, ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న అంచనాలు మరింత పెరిగాయి.

# కింగ్డమ్ రిలీజ్‌కు సిద్ధం




టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విజయ్ దేవరకొండ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ డ్రామా 'కింగ్డమ్'. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఓ ఇంటెన్స్ యాక్షన్ పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు విడుదలైన పోస్టర్స్, గ్లింప్సెస్ చూసిన ప్రతి ఒక్కరికీ ఆయనలో కొత్త యాంగిల్ కనిపిస్తోంది. ఈ పాత్ర కోసం విజయ్ భారీగా ట్రాన్స్‌ఫర్మ్ అయినట్టు- సమాచారం. అతని పెర్ఫార్మెన్స్ ఈసారి మరో లెవెల్‌లో ఉండనుందట. ఇక భాగ్యశ్రీ బొర్సె హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉండగా.. ఇటీవల వరుస వాయిదాలు తీసుకుంటూ వచ్చిన 'కింగ్డమ్', ఎట్టకేలకు రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేసుకుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదాల కారణంగా నిరాశ చెందిన ఫ్యాన్స్ ఇప్పుడు ఊపిరి పీల్చు కుంటు-న్నారు. మొత్తనికి 'కింగ్డమ్' మూవీ, ఇప్పుడు దూసుకెళ్లేందుకు సిద్ధమైంది. అభిమానులకూ, బాక్సాఫీస్‌కి ఇది మంచి ఉత్సాహం కలిగించే సినిమా కావొచ్చని ఇండస్ట్రీలో జోరుగా చర్చ సాగుతోంది.

# కాంతారా..ప్రీక్వెల్ పోస్టర్ రిలీజ్

కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి నటించిన కాంతార చిత్రం ఎంత పెద్ద విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమా దేశ వ్యాప్తంగా ప్రభంజనం సృష్టించింది. ఇప్పుడు ఈ చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. అయితే కన్నడ స్టార్ హీరో, దర్శకుడు రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు సర్‌ప్రైజ్ అందించింది 'కాంతార: ఏ లెజెండ్ - చాప్టర్ 1' సినిమా బృందం. చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ ఓ పోస్టర్ విడుదల చేశారు. ఇందులో రిషబ్ లుక్ అదిరిపోయేలా ఉంది. వరాహస్వామి గర్జిస్తే ఎలా ఉంటుందో... అలా తాజా పోస్టర్‌లో వీరోచితంగా రిషబ్ శెట్టి కనిపించారు. ఈ లుక్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో రిషబ్ ముఖం పూర్తిగా కనిపించలేదు. కానీ తాజాగా రిలీజ్ చేసిన బర్త్‌డే పోస్టర్‌లో మాత్రం ఆయన పవర్‌ఫుల్ లుక్‌తో ఫ్యాన్స్‌కి ఫుల్ ట్రీట్ అందించారు. ఇది అసలు సిసలైన ఫస్ట్ లుక్ అని అభిమానులు భావిస్తున్నారు. 'కాంతార' తొలి భాగం రిలీజైనప్పుడు ఈ సినిమాని పాన్ ఇండియాగా రిలీజ్ చేయాలనే ఆలోచన రిషబ్‌కి లేదు. కానీ కన్నడలో ఘన విజయం సాధించిన తర్వాత తెలుగు, తమిళ, హిందీ సహా ఇతర భాషల్లో విడుదలై సంచలనం రేపింది. అదే విజయంతో ప్రీక్వెల్‌కు శ్రీకారం చుట్టారు. హోంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం అక్టోబర్ 2 గాంధీ జయంతి)న విడుదల కానుంది. సినిమాను కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఇది కన్నడ ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద రిలీజ్ అని పేర్కొంటున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో 'కేజీఎఫ్', 'సలార్' వంటి భారీ సినిమాలను నిర్మించిన హోంబలే ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.




# చిరు సినిమాలో నటిస్తున్నా: వెంకటేశ్

స్టార్ హీరో వెంకటేశ్ తన రానున్న సినిమాల లైనప్ చెప్పి అభిమానుల్లో జోష్ నింపారు. అమెరికాలో వైభవంగా జరిగిన 'నాట్స్ 2025'లో సందడి చేసిన వెంకటేశ్ తన సినిమాల గురించి మాట్లాడారు. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వెంకీ చిరంజీవి సినిమాలో కనిపించనున్నట్లు ఎన్నో రోజులుగా వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ విషయాన్ని వెంకీ మామ కూడా ధ్రువీకరించారు. ఆ పాత్ర ఎలా ఉంటుందో కూడా చెప్పారు. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌తో ఓ ప్రాజెక్ట్ చేస్తున్నా. అలాగే చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నాను. అది చాలా ఫన్నీగా ఉంటు-ంది. ప్రేక్షకులకు నవ్వులు పంచుతుంది. అలాగే మీనాతో కలిసి 'దృశ్యం 3' సినిమా చేస్తున్నా. ఇటీవల అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం'తో హిట్ కొట్టాం. మేమిద్దరం మళ్లీ రాబోతున్నాం. వీటన్నింటితో పాటు- మరో భారీ ప్రాజెక్ట్‌లో నా స్నేహితుడితో కలిసి నటిస్తున్నాను. తెలుగు ఇండస్ట్రీలో ఆయన ఓ పెద్ద స్టార్' అని వెంకటేశ్ తెలిపారు. తనపై ప్రేమాభిమానాలు చూపుతోన్న అభిమానులకు నాట్స్ వేదికగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ ఏడాది పెద్ద పండగకు 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ పెద్ద విజయాన్ని సొంతం చేసుకున్నారు వెంకటేశ్. వచ్చే సంక్రాంతికి అనిల్ రావిపూడి - చిరంజీవి కాంబోలో రానున్న సినిమా విడుదల కానున్న విషయం తెలిసిందే. వినోదంతో పాటు- బలమైన భావోద్వేగాలు నిండిన యాక్షన్ ఎంటర్-టైనర్‌గా ఈ చిత్రం రూపొందనుంది. ఇందులో వెంకటేశ్ కనిపించనున్నారు.





# సినిమా బిజీలో వ్యక్తిగత జీవితం కోల్పోతున్నా

## స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న ఆవేదన

పాన్ ఇండియా స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతున్న అందాల నటి రష్మిక మందన్న. ఇటీవల ఈ ముద్దుగుమ్మ నటించిన ప్రతి సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుంది. అయితే కెరీర్‌లో అగ్రస్థాయికి చేరుకున్నా, దాని వెనక తన వ్యక్తిగత జీవితంలోచేసిన త్యాగాలు, ఎడబాటు- గురించి మాట్లాడుతూ ఎమోషనల్ అయింది. రష్మిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నేను దాదాపు ఏడాదిన్నరగా మా ఇంటికి వెళ్లలేకపోయాను. నా చెల్లి ఇప్పుడు 13 ఏళ్లు. ఆమెతో గడిపే అమూల్యమైన క్షణాలను కోల్పోతున్నానని ఎప్పుడూ బాధగా అనిపిస్తుంది. నాకు ఆమెకి 16 ఏళ్ల తేడా. అయినా, మా మధ్య అనుబంధం చాలా బలంగా ఉంది. ఒక్కోసారి శని, ఆదివారాలు ఇంట్లో ఉండాలనిపిస్తుంది... సెలవు దొరక్క ఏడుపొస్తుందని బాధపడింది. కేవలం కుటుంబం మాత్రమే కాదు, స్నేహితుల నుండి కూడా దూరం అయ్యాను. ఒకప్పుడు చిన్న చిన్న ట్రిప్స్‌కు, పార్టీకి నన్ను పిలిచే స్నేహితులు ఇప్పుడు కాల్ చేయడం మానేశారు. ఎందుకంటే, ఆవిడ బిజీగా ఉంటు-ంది అనే భావన వాళ్లలో నెలకొందని నేను ఫీలవుతున్నాను. నిజానికి వాళ్లతో పాటు- గడిపే క్షణాలు జీవితానికి చాలా అవసరం. కానీ ఈ బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్లను మిస్ అవుతున్నాను. తన తల్లి చెప్పిన మాటలని కూడా రష్మిక గుర్తు చేసుకుంది. మా అమ్మ ఎప్పుడూ చెబుతుండేది . జీవితంలో రెండు దారులు ఉంటాయి. ఒకటి కెరీర్, మరొకటి వ్యక్తిగత జీవితం. రెండింటినీ బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం. కానీ నేనైతే రెండు వైపులా సమంగా వెళ్తానని నమ్మే మనస్తత్వం ఉన్న వ్యక్తిని. కానీ నిజంగా ఇది ఎంత కష్టం అనేది ఇప్పుడు అనుభవిస్తున్నాను అని రష్మిక పేర్కొంది. ప్రస్తుతం రష్మిక మందన్న వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు.బాలీవుడ్‌లో ఆయుష్మాన్ ఖురానాతో కలిసి 'తామా', తెలుగులో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'మైసా' చిత్రాలు చేస్తుంది.



# అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై హత్యాయత్నం,అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి

**బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి నిందితులపై దేశద్రోహం కేసు నమోదు చేయాలి**

**పీలేరు ప్రజా సంఘాలు డిమాండ్**



పీలేరు(విజయ సారథి):తథాగతుడు గౌతమ బుద్ధుని తల నరికిన ఉన్మాద దుర్ఘటనపై విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసి నిందితులపై దేశ ద్రోహం నమోదు చేసి,కుల వివక్షతో బౌద్ధులను అవమానించి – దురుసు ప్రవర్తనతో దళిత నేతల్ని గాయపరచి , బాధితులపై తప్పుడు కేసులు నమోదు చేయించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై హత్యాయత్నం మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి ఎస్పీ ని సస్పెండ్ చేయాలని పీలేరులో ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు. నేడు పీలేరు పట్టణంలో ఏఐటీయూసీ కార్యాలయం లో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య అధ్యక్షతన పీలేరు ప్రజా సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల పోరాట సమితి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎద్దుల మహేష్ యాదవ్, భారతీయ అంబేద్కర్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, ఏపీ ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ ముల్లంగి చంద్రయ్య,మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుర్రం నారాయణ, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, సిపిఐ నాయకులు టిఎల్ వెంకటేష్, ఎమ్మెస్పీ జిల్లా నాయకులు ఎన్. సుధాకర్ బాబు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున ,రాష్ట్ర గిరిజన సమైక్య జిల్లా కన్వీనర్ కిల్లా విజయ్ కుమార్, ఔజఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృతేజ , ఏఐటీయూసీ నాయకులు నరసింహులు ,బిస్మిల్లా ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బోదేశా వలిలు హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం అంకి శెట్టిపల్లి గ్రామంలో ఉన్న బుద్ధుని కొండపై ఇటీవల గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఉన్మాద ఉద్ఘటనపై సకాలంలో మదనపల్లె తాలూకా సిఐ కళా వెంకటరమణ నిర్వాహకుల ఫిర్యాదు స్వీకరించకుండా కేసును నీరుగాచేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బుద్ధ అంబేద్కర్ సమాజ్ ఫౌండర్ పిటీఎం శివప్రసాద్ మరియు బౌద్ధులు శాంతియుతంగా దమ్మ దీక్ష చేస్తుండడంతో అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అప్రజాస్వామికంగా వ్యవహరించి బుద్ధుని తల నరికి, తల –మొండెం వేరు చేసిన మతోన్మాదుల్ని గుర్తించి, అరెస్టు చేయడం పక్కన పెట్టి, బుద్ధుని తల నరికిన ఉన్మాదంపై నరోద్దుకు సంబంధం లేకుండా శాంతియుతంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ముందు దీక్ష చేస్తున్న వారిని అరెస్టు చేయడానికి పెద్ద సంఖ్యలో పోలీసులను పంపించడాన్నీ వీరు తప్పు పట్టారు . దీక్షకు నాయకత్వం వహించిన బౌద్ధ ఉపాసకులు పీటీయం శివప్రసాద్ ను వెంటనే అరెస్టు చేసి, దీక్ష శిభిరం ధ్వంసం చెయ్యమని ఆదేశాలు ఇవ్వడం దీంతో రెచ్చిపోయిన పోలీసులు శివప్రసాద్ గారిని రిక్వెస్ట్ మీద వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు పిలిపించి, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకూ ఎస్పై ఛాంబర్ లో నిర్బంధించి శివప్రసాద్ పట్ల దురుసుగా ప్రవర్తించగా ఆయన అస్వస్థతకు లోనై గుండెపోటు రావడంతో కనికరం కూడా లేకుండా వారిపై ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో పోలీసులు అక్రమ కేసులు నమోదు చేయడం అప్రజాస్వామిక చర్య అని వీరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పిటిఎం శివప్రసాద్ కు కోలార్ ఆసుపత్రి నందు అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నారు. శివ ప్రసాద్ అనారోగ్య సమస్యకు పోలీసు డిపార్ట్మెంట్ నైతిక బాధ్యత వహించి ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన కేసులను ఎత్తివేయాలని వీరు కోరారు. అన్నమయ్య జిల్లాలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పౌర హక్కుల్ని గాలికొదిలేసి, తన సొంత రాజ్యాంగం అమలు చేస్తున్నారని ,ఏ జిల్లాలోనూ లేని అప్రజాస్వామిక విధానాలు ఇక్కడ అమలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుండడంతో ఎస్పీ అమలు చేస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రశ్నించినందుకు దళితులపై ఆయన ఆగ్రహం పెంచుకొని , బౌద్ధ విశ్వాసులపై స్థానిక పోలీసుల ద్వారా తప్పుడు కేసులు కట్టించి భౌతికంగా హింసించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు పై హత్యాయత్నం మరియు అట్రాసిటీ కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో జరిగే ఛలో మదనపల్లె కార్యక్రమానికి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని వీరు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు సంఘాల నాయకులు చీకటి పల్లి రామాంజులు, అమృతపురి శ్రీనివాసులు ,ఎర్రబల్లి మల్లికార్జున, నాగేశ్వరరావు, మద్దెల రమేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్రకు తగ్గిన ఇన్‌ఫ్లో

**8 క్రస్ట్ గేట్లు మూసిన అధికారులు**

కర్నూలు,జూలై10: తుంగభ జలాశయానికి ఇన్‌ఫ్లో తగ్గడంతో 8 క్రస్ట్‌గేట్లు క్రిందకు దించి కేవలం 13క్రస్ట్‌గేట్ల గుండా మాత్రమే దిగువకు వరదనీరు విడుల చేస్తున్నట్లు బోర్డు అధికారులు తెలిపారు. తుంగభద్ర పై భాగం ప్రాంతాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టటడంతో తుంగభద్ర జలాశయానికి వరద నీరు తగ్గుముఖం పట్టడంతో బుధవారం అధికారులు 8 క్రస్ట్‌గేట్లను మూసేశారు. బుధవారం సాయంత్ర 4గంటల సమయానికి అధికారులు సేకరించిన సమాచారం మేరకు ప్రస్తుతం జలాశయం ఎత్తు 1624.78 అడుగులకు నీటి మట్టం చేరుకోగా, జలాశయానికి 46,270 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. వివిధ సాగునీటి కాలువలకు వదులుతుండగా, జలాశయం 13క్రస్ట్‌గేట్లలో ఒక్కో గేటు– 2.5అడుగులు చొప్పు ఎత్తి 36,699 క్యూసెసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు– బోర్డు అధికారులు వివరించారు. ప్రస్తుతం జలాశయంలో 75.77 టీ–ఎంసీల నీరు నిలువ ఉంచి. గత ఏడాది ఇదే సమయానికి 51,955 క్యూసెక్కుల వరద నీరు జలాశయానికి వచ్చి చేరుతుండగా 23.079 టిఎంసి నీరు నిలువ ఉన్నట్లు– తెలిపారు.

## ఘనంగా శ్రీ సహస్ర విద్యానికేతన్ లో విద్యార్థితల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం

కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా జగ్గంపేట శ్రీ సహస్ర విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో ఘనంగా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై. ఆర్. కె. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల పట్ల తమ యొక్క తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిని సెల్ ఫోన్లు ఇవ్వకుండా చదువుపై శ్రద్ధ చూపించే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం గత విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగ్గంపేటసీఐ వై. ఆర్.కె.శ్రీనివాస్ చేతుల మీదుగా సన్మానించినగదు ప్రోత్సాహంఅందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ కందులమణికంఠ



మాట్లాడుతూ 2024బి 25 సంవత్సరం పదో తరగతిలో 550 కంటే అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు శ్రీ సహస్ర రైజింగ్ స్టార్ లుగా ఎంపిక చేసామని అలాగే 550 మార్కులు దాటిన విద్యార్థులకు 30 శాతం మరియు 590 మార్కులు వచ్చిన ఒకరికి 50 శాతం ఫీజు ను పై కాలేజీలో చదువు నిమిత్తం జగ్గంపేటసీఐశ్రీనివాస్ చేతుల మీదుగా నగదు రూపంలో అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కే. గంగాధర్, పాఠశాల హెచ్‌ఎం సిహెచ్. సత్యనారాయణ, పంచాయతీకార్యదర్శి సంతోష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని ,విద్యార్థులు యొక్క తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల లక్ష్య సాధనలో తల్లిదండ్రుల తోడ్పాటు చాలా అవసరం

**తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి.టి.ఎం.లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



విశాఖపట్టణం(విజయ సారథి):పిల్లల లక్ష్య సాధనలో తల్లిదండ్రుల తోడ్పాటు చాలా అవసరమని, వారే తొలి గురువులని.. వారి అలవాట్లు, నడవడికే పిల్లలపై చాలా ప్రభావం చూపుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. చిన్నారులకు రోజూ ప్రత్యేక సమయం కేటాయించాలని, పాఠశాల నుంచి వచ్చాక కుశల ప్రశ్నలతో వారిని ఉత్తేజపరచాలని సూచించారు. మనసువిప్పి మాట్లాడాలని, వారి మనసులో ఉన్న భావాలను తెలుసుకోవాలని హితవు పలికారు. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులపైన ఎంత బాధ్యత ఉందో.. తల్లిదండ్రులపై కూడా అంతే ఉందని పేర్కొన్నారు. మెగా పేరెంట్ – టీచర్స్ మీటింగుల్లో భాగంగా చినగదలి మండలం తోటగరువు జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లల శక్తి సామర్థ్యాలు, లక్ష్యాలు, ఇతర అంశాల గురించి తెలుసుకోవటం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఒకరినొకరు అర్థం చేసుకొని చిన్నారులకు బంగారు భవిష్యత్తును అందించటమే ఈ పేరెంట్– టీచర్ మీటింగుల ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం చాలా విజయవంతంగా సాగిందని, ఆయన సూచనల మేరకు ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఒక చోట చేర్చి పలు అంశాలపై చర్చించేందుకు అవకాశం కల్పించామని పేర్కొన్నారు.ప్రేమను చదువుగా మార్చాలి... ఉన్నత స్థానాలకు చేర్చాలి"పిల్లలపై ఉన్న ప్రేమను తల్లిదండ్రులు చదువుగా మార్చాలి. వారిని సరైన మార్గంలో నడిపించాలి. అప్పుడే పిల్లలు మంచి వైపు పయనిస్తారు. తల్లిదండ్రులు ఫోన్ వినయోగానికి దూరంగా ఉండాలి. పిల్లలు బడి నుంచి వచ్చాక వారితో ప్రత్యేకంగా మాట్లాడాలి. వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలి. వారి సందేహాలను నివృత్తి చేయాలి. అప్పుడే వారు మంచిగా రాణిస్తారు. వారికి కష్టంగా ఉన్న సబ్జెక్టులపై ఇష్టం పెరిగేలా వ్యవహరించాలి. చెడుపై మరళకుండా జాగ్రత్త వహించాలి. ఒక జనరేషన్ మారితో ఆటోమేటిక్‌గా తర్వాత తరం మారుతుంది. చదువే దేవుడు మనకిచ్చిన వరం. దాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లల్ని ఉత్తమ స్థానాలకు చేర్చాలి" అని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు.అప్పటికీ ఇప్పటికీ చాలా మార్పు వచ్చింది...."తనిఖీలో భాగంగా గతంలో తోటగరువు పాఠశాలకు వచ్చాను. అప్పటికీ ఇప్పటికీ ఇక్కడ చాలా మార్పులు వచ్చాయి. చక్కని మైదానం, ప్రహరీ ఉంది. మంచి ఆహ్లాదకర వాతావరణం ఉంది. ఈ రోజు మీతో పాటు కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉంది. స్థానిక ఎమ్మెల్యే కూడా పిల్లలకు తాగునీటి ప్లాంట్ సమకూర్చటం సంతోదాయకం. అంతేకాదు ఇక్కడ నుంచి విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి వెళ్లారు. భవిష్యత్తులో మరింత మంది వెళ్లాలి. ఎక్కడ విన్నా తోటగరువు పాఠశాల పేరే వినబడాలి. పిల్లలు చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలి. ఆవకాయ బాగుందని దాన్నే తింటూ.. అన్నాన్ని విడిచిపెట్టకూడదు. అదే విధంగా కేవలం చదువే చదువుతూ ఆటలను విస్మరించకూడదు. మీకు ఆకాశమే హద్దు. చక్కగా చదవండి. మంచి పొజిషన్ కు వెళ్లండి" అని కలెక్టర్ అన్నారు.ప్రయివేటు కంటే ప్రభుత్వ బడుల్లోనే మంచి వసతులు, నిపుణులుప్రయివేటు పాఠశాలల కంటే ప్రభుత్వ బడుల్లోనే ఎక్కువ సదుపాయాలు ఉన్నాయని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. చాలా మంది ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే ఉత్తమ స్థానాలకు చేరుకున్నారంటూ కలెక్టర్, ఇతర అధికారులను పిల్లలకు చూపించి మాట్లాడారు. తోటగరువు పాఠశాలలో తాగునీటికి సంబంధించి సమస్య ఉందని అధికారులు చెప్పారు.. వెంటనే స్పందించి నాకు తోచిన సాయం అందించాను అని ఎమ్మెల్యే గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. మంత్రి లోకేశ్ మంచి ఉద్దేశంతో ఈ పేరెంట్ టీచర్స్ మీటింగులు పెట్టిస్తున్నారని, తద్వారా చిన్నారులకు మంచి భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఆసక్తి, ఇష్టం చూపించే ఏ పని చేసినా విజయం వరిస్తుందని, ఆ దిశగా అందరూ కలిసికట్టుగా పయనించాలని సూచించారు. పిల్లలు మంచిగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగిన నాడే మాలాంటి వాళ్లకు సంతోషంగా ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏపీసీ చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారులు, స్థానిక కార్పొరేటర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బంగారుపాళ్యం దాడిపై ఆందోళన, నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ డిమాండ్

తిరుపతి(విజయ సారథి):బంగారుపాళ్యంలో వైఎస్సార్‌సీపీ అల్లరి మూకల దాడిలో గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆంధ్రాజ్యోతి ఫోటోగ్రాఫర్ శివకుమార్‌పై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ డిమాండ్ చేసింది.ఈ దాడికి సంబంధించి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ ఎపిఎంఎఫ్ జిల్లా కార్యదర్శి జి. తిరుపాల్, పరందామా రెడ్డి ఎపిఎంఎఫ్ ఇ సి సభ్యుడు సాయికుమార్.ఇతర ప్రతినిధులు గురువారం తిరుపతి జిల్లా లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ ఆచారిని కలిసి వినతి పత్రం అందజేశారు.

## శ్రీ మఠంలో బృందావనానికి ప్రత్యేక పూజలు



మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మఠంలో స్వామికి ఇష్టమైన రోజు గురువారం కావడంతో బృందావనానికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. సుప్రభాత సేవతో మొదలుకొని నిర్మాల్యం, ఫల పంచామృత అభిషేకాలు, క్షీరాభిషేకాలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పూలు, పట్టు వస్త్రాలతో అలంకరించారు. నైవేద్యాలు సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు. ఉంజల్ మంటపంలో ఉత్సవ రాయల పాదపూజ, సర్వసేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఎన్నికల అధికారి

మంత్రాలయం(విజయ సారథి):శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు మంత్రాలయం నియోజకవర్గం ఎన్నికల అధికారి డిప్యూటీ కలెక్టర్ అనురాధ గురువారం వచ్చారు. వారికి శ్రీ మఠం అధికారులు ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు. వారు ముందుగా మాంచాలమ్మ దేవికి విశేష కుంకుమార్చన నిర్వహించి, మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం గురువు రాయల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతి ఫలమంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట ఎమ్మార్వో రమాదేవి, డిప్యూటీ తహసిల్దార్ గురు రాజారావు, ఆర్ఐ జనార్ధన స్వామి, వీఆర్వో భీమన్న గౌడ్ ఉన్నారు

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మేఘాలయ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ బృందం



విశాఖపట్టణం(విజయ సారథి):స్టడీ టూర్ నిమిత్తం గురువారం సాయంత్రం జిల్లాకు చేరుకున్న మేఘాలయ రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ బృంద సభ్యులు మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను తన ఛాంబర్లో కలిశారు. ఈ క్రమంలో వివిధ అంశాలపై చర్చించుకున్నారు. వీళ్లంతా జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటిస్తారు. విశాఖపట్టణం పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాజెక్టులు, ఇతర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారు. పోర్ట్, క్రూయిజ్, లాంజ్ తదితర ప్రాంతాలను సందర్శిస్తారు. జిల్లా పర్యటన అనంతరం 12న వారు భువనేశ్వర్ వెళ్తారు. కలెక్టర్ ను కలిసిన వారిలో కమిటీ ఛైర్మన్, ఆ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు, అధికారులు, సలహాదారులు తదితరులు ఉన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**సీఎస్ తో వీసీ అనంతరం అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

విశాఖపట్టణం(విజయ సారథి):సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అన్ని చోట్లా ఫాగింగ్ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర పి–4 ఫౌండేషన్, పాజిటివ్ పబ్లిక్ పెరసప్షన్, రిలయెన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ యూనిట్లు, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, వివిధ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీసీ హాలు నుంచి వర్చువల్ గా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జిల్లాకు సంబంధించిన అంశాలను వివరించారు.వీసీ అనంతరం అధికారులతో మాట్లాడుతూ వివిధ అంశాలపై చేపట్టాల్సిన చర్యల గురించి సూచనలు చేశారు. అన్ని వసతి గృహాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పారిశుధ్య చర్యలు పక్కాగా చేపట్టాలని సూచించారు. దోమల నివారణలో భాగంగా వీధులు, ప్రధాన ప్రాంతాలు, వసతి గృహాలు, అపార్ట్మెంట్ల వద్ద క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని చెప్పారు. వసతి గృహ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు చేపట్టాలని, షెడ్యూల్ ప్రకారం వైద్య సిబ్బంది వసతి గృహాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించాలని చెప్పారు.వీసీలో ఆయనతో పాటు సీపీఓ కె. శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జిఎం ఆదిశేషు, డీఎంఎం హెచ్వో పి. జగదీశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె. రామారావు, సీఎంవో నరేష్ కుమార్, విభిన్న ప్రతిభావంతు శాఖ ఏడీ కవిత, జిల్లా మలేరియా నివారణ అధికారిణి తులసి, బీసీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నేతలు మారలేదు

## రాష్ట్ర మంత్రి టీజీ భరత్

కర్నూలు(విజయ సారథి):ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైఎస్సార్సీపీ నేతలు ఇంకా మారలేదని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూల్‌లోని 13వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన పర్యటించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ఏడాది పాలనపై ప్రజలు పూర్తి సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏ ఇంటికి వెళ్లినా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారని చెప్పారు. తల్లికి వందనం పథకం దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. అందుకే ప్రజల వద్దకు వెళ్లి వీటన్నింటిని వివరించి ఇంకా నాలుగేళ్లలో చేయాల్సిన అభివృద్ధి గురించి అర్థమయ్యేలా వివరిస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం మరో రెండు మూడు దశాబ్దాలు ఇలాగే కొనసాగితే దేశంలో నెంబర్ వన్ స్టేట్‌గా ఏపీ ఉంటుందని మంత్రి టీజీ భరత్ చెప్పారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే.. తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేపై ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం దారుణమని మండిపడ్డారు. ఇలాంటి నీచమైన వ్యాఖ్యలు చేయడం వైఎస్సార్సీపీ పార్టీ నాయలకులకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నప్పటికీ ఆయన ఇంకా వాటిని సమర్థించుకోవడం తగదన్నారు. ఒకవైపు ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నప్పటికీ ఎవరో ఏదో మూలన చెప్పిన వ్యాఖ్యలను పట్టుకుని దాన్నే పెద్దగా చూపిస్తూ సాక్షి పేపర్‌లో, ఛానెల్‌లో వార్తలు రాస్తున్నారని మండిపడ్డారు. సాక్షి పేపర్‌ను, ఛానెల్‌ను బ్యాన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్పొరేటర్ విజయ్ లక్ష్మీ, వార్డు ఇన్చార్జిలు, క్లస్టర్ ఇంచార్జీలు, కో క్లస్టర్ ఇన్చార్జీలు, బూత్ ఇంఛార్జులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు తల్లిదండ్రులే..!

## జేసీ అదితిసింగ్

### ఘనంగా కడప మున్సిపల్ ఉన్నత పాఠశాల (మెయిన్స్) లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం




.కడప(విజయ సారథి):విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు తల్లిదండ్రులే అని.. నమ్మిన రాష్ట్ర ప్రభుత్వం పేరెంట్, టీచర్ల సమావేశాలను అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తోందని.. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పేర్కొన్నారు. గురువారం కడప నగరపాలక ఉన్నత పాఠశాల (మెయిన్స్) లో నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశ సభలో జేసీ మాట్లాడుతూ... సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే అభివృద్ధికి కళ్లెం వేసినట్లే అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ప్రభుత్వం పని చేస్తుందని.. విద్యార్థుల భద్రతకు పాఠశాల ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రుల బాధ్యత చాలా అవసరం అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కేవలం మౌలిక వసతులే కాకుండా.. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను, సత్ ప్రవర్తనను నేర్పించే ప్రధాన ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందుకోసం పాఠశాల నిర్వహణ కమిటీలను పటిష్టంగా నిర్వహిస్తూ.. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సమన్వయం చేస్తూ పేరెంట్స్, టీచర్స్ సమావేశాలను అన్ని పాఠశాలల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు.ఇందుకోసం... పేరెంట్స్ కమిటీలు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు సమన్వయంతో పనిచేసి ఆదర్శవంతంగా ముందుకెళ్లాలన్నారు. పాఠశాలలకు సంబంధించి ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా పేరెంట్స్ కమిటీల ద్వారా నిర్వహించడం జరుగుతోందని.. ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కడప మున్సిపల్ కార్పొరేషన్ స్కూలులో.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకంలో భాగంగా.. అధునాతన వసతులు, అత్యంత సుచిగా, రుచిగా భోజనం అందించేందుకు సెంట్రల్ స్మార్ట్ కిచెన్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు వయసుకు తగ్గట్టు ఎత్తు లేకపోయినా బరువు లేకపోయినా అటువంటి పిల్లల ప్రత్యేకంగా గుర్తించి వారికి మధ్యాహ్న భోజన పథకం ద్వారా ఇచ్చే పోషకాలతో కూడిన ఆహారము అందించి వారి ఆరోగ్యం పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులకు కూడా బలబర్ధకమైన ఆహారం అందించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రణాళికలు రూపొందిస్తామన్నారు.అనంతరం ఆ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించిన పలువురు పూర్వ విద్యార్థుల అనుభవాలను.. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో భావోద్వేగాలకు లోనవుతూ పంచుకున్నారు.×× కార్యక్రమంలో ముందుగా.. అత్యధిక విద్యార్థుల సంఖ్య ఉన్న కడప మున్సిపల్ (మెయిన్) హై స్కూల్ లో.. పలు పాఠశాల తరగతి గదులు, పాఠశాల ఆవరణాన్ని, మోడల్ సెంట్రల్ కిచెన్ ను జేసీ పరిశీలించారు. ప్రస్తుత విద్యా విధానం, సిలబస్, పరీక్షల నిర్వహణ మొదలైన అంశాలపై విద్యార్థుల అభిప్రాయాలను వారు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ముందుగా "తల్లికి వందనం" కార్యక్రమంలో భాగంగా.. విద్యార్థులు తల్లిదండ్రులకు పాదాభివందనం, పుష్పఅర్చన్లు చేయగా తల్లులు పిల్లలను దీవించడం జరిగింది. తదనంతరం తల్లుల ఉత్తమ రచనల పఠనం, ఉత్తమ విద్యార్థుల, పూర్వ విద్యార్థుల ప్రసంగం, విద్యార్థుల ప్రశ్నలకి ముఖ్య అతిథిలతో సమాధానాలు ఇవ్వడం జరిగింది."ఒక చెట్టు తల్లి పేరుతో" కార్యక్రమంలో భాగంగా.. ముఖ్య అతిథులు పిల్లలకు మొక్కలను అందివ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులు వారి తల్లుల పేరుతో ఒక్కో మొక్కను పాఠశాల ఆవరణలో నాటడం జరిగింది. అనంతరం కడప మున్సిపల్ కార్పోరేషన్ వారి ద్వారా.. పాఠశాల కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అతిథులందరితో కలిసి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.చివరగా తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి.. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని అతిథులు భోంచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కార్పొరేటర్ సూర్యనారాయణ, ఎంఇఓలు గంగిరెడ్డి, ఇర్షద్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ , హెచ్ ఎం ముబీనా రెహ్మాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### వసతి గృహాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి
### సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
### పి4 ఫోర్ మోడల్ సర్వే పగడ్బందీగా చేపట్టాలి
### జిల్లా కలెక్టర్ జి .రాజకుమారి

నంద్యాల(విజయ సారథి):జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్‌వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి స్వర్ణాంధ్ర పి-4, ప్రజా సానుకూల అవగాహన, సీజనల్ వ్యాధులు, సంక్షేమ వసతి గృహాల నిర్వహణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, జేసిలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. నంద్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్ విసీ లో పాల్గొన్నారు.విసీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.... వర్షాకాలంలో అంటివ్యాధులు ప్రబలకుండా జిల్లాలో పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా వసతి గృహాలలో హాస్టల్ వార్డెన్ లు పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డయేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు



ప్రబలకుండా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆళ్లగడ్డ, ఆత్మకూరు, డోన్, బేతంచెర్ల, మండలాలలో పారిశుద్ధంపై వ్యతిరేక వార్తలు వస్తున్నాయని వీటిపై అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు.పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టడం జరుగుతోందని పి-4 మోడల్ సర్వే గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే మార్గదర్శలను గుర్తించే ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలలో సానుకూల అవగాహన పెరిగేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ అంశాల గురించి కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులకు తులాభారం

మంత్రాలయం(విజయ సారథి):మంత్రాలయం గురు రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీకి భక్తులు తులాభారం నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరు, సిరుగుప్ప పట్టణానికి చెందిన భక్తులు గురు పౌర్ణమి పురస్కరించుకొని తులాభారం నిర్వహించారు. ముందుగా శ్రీ మఠం అర్చకులు తులాభారాన్ని పూజలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి కి సరి సమానమైన వస్తువులను పెట్టి తులాభారం చేశారు. తులాభారం చేయించడం భక్తులకు పీఠాధిపతి ఆశీర్వదించారు.



# రైతులకు, యువతకు ఉపయోగపడేలా పరిశ్రమలు ఏర్పాటు చేయండి

### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి
### పుట్టపర్తి విమానాశ్రయంలో కేంద్ర మంత్రికి దగ్గుపాటిని పరిచయం చేసిన మంత్రి నారా లోకేష్
### అనంతపురం యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
### మంత్రి నారా లోకేష్ కు వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం(విజయ సారథి):అనంతపురం జిల్లాలో రైతులకు, యువతకు ఉపయోగపడే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొనేందుకు కేంద్రమంత్రి పుట్టపర్తికి వచ్చారు. అదే సమయంలో మెగా పీటీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి నారా లోకేష్ కొత్తచెరువుకు వచ్చారు. ఈ ఇద్దరు మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పుట్టపర్తి విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన అనంతపురం నియోజకవర్గ పరిధిలో ఎక్కువమంది నిరుద్యోగ యువత ఉన్నారని వారికి ఉద్యోగాలు కల్పించేలా వ్యవసాయ అనుబంధ రంగ పరిశ్రమలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎక్కువగా పండ్ల తోటలు, వేరుశనగ, మిర్చి, టమోటా వంటి పంటలు సాగవుతున్నాయని వీటికి అనుబంధంగా ఉండే పరిశ్రమలు ఏవైనా ఏర్పాటు చేస్తే ఇటు రైతులకు అటు యువతకు ఉపయోగపడతాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇద్దరు మంత్రులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వీడ్కోలు పలికారు.



# తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహణ

### పాఠశాలల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
### విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలి
### జీవితంలో స్థిరపడి తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలి
### జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

కర్నూలు(విజయ సారథి):తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం వెల్దుర్తి మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా విద్యా శాఖా మంత్రి పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.. విద్యార్థులకు యూనిఫామ్స్, కిట్స్, పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.అలాగే విద్యార్థుల ప్రయోజనం కోసం ప్రతి ఏడాది మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ను నిర్వహించడం జరుగుతోందన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు.. తల్లిదండ్రులు మీ కోసం ఎంతో కష్టపడుతున్నారని, ఆ కష్టాన్ని గుర్తుంచుకుని, బాగా చదివి, మంచి ఉద్యోగాన్ని సంపాదించుకుని వారికి ఆసరా గా నిలవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.. పదవ తరగతి మొదటి మెట్టు అని, ఇందులో మంచి మార్కులు సాధించి, అదే ప్రేరణతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాలలో మంచి ప్రవర్తనతో మెలగాలని, బాగా చదువుకోవాలని, తనకంటూ ఒక ప్రత్యేకతను కలిగి ఉండాలని, ఇవన్నీ ఆచరిస్తే విలువ, గౌరవం పెరుగుతుందని హితవు పలికారు. పక్క వారితో పోల్చుకుని, తాను బాగా చదవలేమని న్యూనతా భావంతో ఉండొద్దని, కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని కలెక్టర్ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు... కనీస నైపుణ్యాలను సాధించడం పై దృష్టి పెట్టాలని, చదువుతో పాటు ఆటల్లో కూడా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు..తామంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వాళ్ళమే అని, తాను కూడా రెసిడెన్షియల్ స్కూల్ లో చదివానని కలెక్టర్ గుర్తు చేశారు..ఈ స్కూల్ లో ఉపాధ్యాయులు చదువుతో పాటు పిల్లలకు హ్యాండ్ రైటింగ్, గణితం తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారని కలెక్టర్ అభినందించారు..ఉపాధ్యాయుల బోధనతో, ఉన్నత స్థానాలకు చేరుకున్న వారిని స్ఫూర్తిగా పెట్టుకుని, పోటీ తత్వాన్ని పెంచుకుని, తమలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు..పాఠశాలలో ఉన్న సమస్యలను ఒక నెల లోపు పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ విద్యార్థుల అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలిస్తూ ఎంతమంది విద్యార్థులు ఉన్నారు?ఈరోజు ఎంతమంది హాజరు అయ్యారు?ఎన్ని సెక్షన్ లు ఉన్నాయి? ఎంతమంది క్లాస్ టీచర్లు ఉన్నారు అని పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న 10 వ తరగతి విద్యార్థులందరూ వంద శాతం ఉత్తీర్ణత ఖచ్చితంగా సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ ను ఆదేశించారు.. ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో నిర్వహిస్తున్న సమావేశంలో కూర్చుని పరిశీలించారు. ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నందున , బీసీ సంక్షేమ గృహం సరిపోవడం లేదని అదనంగా మరో బీసీ సంక్షేమ వసతి గృహం కావాలని, నీటి సమస్యను పరిష్కరించాలని హెడ్ మాస్టర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం వంట గదిని పరిశీలిస్తూ కోడి గుడ్లు నాణ్యతగా ఉన్నాయా, భోజనం మంచిగా పెడుతున్నారా అని వంట సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...6 వ తరగతి చదువుతున్న మానస అనే అమ్మాయి 2 రోజుల క్రితం కొత్తగా హాస్టల్ జాయిన్ అయ్యాయని ఏడుస్తుంటే కలెక్టర్ ఆ అమ్మాయిని ఓదార్చి, చాక్లెట్ ఇచ్చి, బాగా చదువుకోవాలని, తల్లితండ్రులను బాగా చూసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు గ్రీన్ పాస్పోర్ట్ తో పాటు కలెక్టర్ మొక్కలను అందచేశారు. మొక్కలను వారి తల్లి పేరు మీద వారి ఇళ్ళలో నాటుకోవాలని, ఆ మొక్కల అభివృద్ధి గురించి పాస్పోర్ట్ లో రికార్డు చేయాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పక్కనే భోజనం చేస్తున్న విద్యార్థిని యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని సూచించారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com